KSR02B153C
కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
జనవరి 22, 2017

రాజకీయ ఉద్దేశభక్తి

సొంత కథలు





తారలకి సంబంధించి ప్రచారంలో వుండే గాసిప్స్ రూమర్స్‌పై తారలు ఎప్పటికప్పుడు క్లారిటీ ఇచ్చినా అభిమానుల్లో ఇంకా ఏదో ఒక సందేహం మిగిలుంటుంది. ఫ్యాన్స్‌లో ఎలాంటి గందరగోళ పరిస్థితులకి తావులేకుండా వుండేందుకు కొందరు నటులు, నిర్మాతలు తమ పర్సనల్ లైఫ్, కెరీర్‌లకి సంబంధించి వివిధ విషయాలని పుస్తక రూపంలోకి తెచ్చారు. సినిమా గాడ్ ఫాదర్ సత్యజిత్‌రే 'చెయిల్డ్ హుడ్ డేస్, ఎ మెమొయిర్' తో ప్రారంభమైన ఈ ఆటోబయోగ్రఫీ హాబీ, కొత్తదనాన్ని ఆపాదించుకుంటూ మరెందరో తారల మనోగతాన్ని బైట ప్రపంచానికి తెలిసేలా చేస్తోంది. 'ది సబ్‌స్టెన్స్ అండ్ ది షాడో', 'రొమాన్సింగ్ విత్ లైఫ్', 'అండ్ దెన్ వన్ డే ఎ మొమోయిర్', 'క్యువైర్', 'యాన్‌యుూజ్వల్', 'ప్రేమ్ నామ్ హై మేరా', 'క్రాకింగ్ ది కోడ్' 'ది స్టైల్ డైరీ ఆఫ్ బాలీవుడ్ దివా', ... దిలీప్ కుమార్, దేవానంద్, నసీరుద్దిన్ షా, జావేద్ అక్తర్, అను అగర్వాల్, ప్రేమ్ చోప్రా, అయుష్మాన్ ఖురానా, కరీనాకపూర్ స్వీయ చరిత్రలుగా పుస్తకరూపం దాల్చితే కొత్త సంవత్సరంలో మరో ఇద్దరు సినీ దిగ్గజాల ఆటోబయోగ్రఫీ పుస్తకాలు ఆవిష్కరింప బడనున్నాయి. నాటి తరం రొమాంటిక్ హీరో రిషికపూర్ స్వీయచరిత్ర 'ఖుల్లమ్ ఖుల్లా' పేరుతో ఈ నెల రెండో వారంలో రిలీజ్‌కి సిద్ధమైతే, బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్ ప్రముఖ రచయిత పూనమ్ సక్సేనాతో కలిసి రూపుదిద్దిన 'యాన్ అన్ సూటబుల్ బాయ్' జనవరి లోనే విడుదల కానుంది.
ఆ విషయాలని తెలుసుకోవాలంటే కొద్ది రోజులు వేచి వుండాల్సిందే.

















ENTERED
KSR02B153

కనిపించని దారుల్లో..

పూర్తిగా మసకబారిన చూపుతో ఓ నాలుగు అడుగులు వేయడమో చాలెంజ్. అదే నలభై కిలోమీటర్లయితే..! మారథాన్ మామూలుగానే ఓ చాలెంజ్. మరి దృష్టి లోపం ఉన్న వ్యక్తి బోస్టన్ మారథానే చేసేస్తే. పదాలు కొత్తగా పుట్టాల్సిందే. పాతవేమన్నా వున్నాయేమోనని వెతకాల్సిందే. తీవ్ర దృష్టి లోపమున్నా బోస్టన్ మారథాన్‌లో ప్రవేశం పొందిన తొలి వ్యక్తిగా రికార్డు సృష్టించాడు బెంగుళూరుకి చెందిన సాగర్ బెహాతి... అని ఇప్పటికి వాడేద్దాం. గొప్ప క్రికెటరవ్వాలన్నా కలను దృష్టి లోపం మసకబార్చినా... మారథానే కాదు సైక్లింగ్‌లోను క్రీడా కెరీర్‌ను స్పష్టంగా చూసుకుంటున్నాడు. స్ఫూర్తివంతమైన తన విజేత కథతో మారథాన్ బాటలో మరి కొందరు విభిన్న ప్రతిభావంతులకు (వికలాంగులకు) దారి చూపిస్తున్నాడు.

సాగర్ కుటుంబంలో క్రికెట్ అభిమానులే ఎక్కువ. చిన్ననాటి నుండి స్థానిక క్రికెట్ క్లబ్‌లో తన తండ్రి, బాబాయిలు ఆడే క్రికెట్ మ్యాచ్‌లని వీక్షిస్తూ పెరిగిన సాగర్ క్రికెట్ వీరాభిమానిగా మారాడు. 14 ఏళ్ల వయసులో అథ్లెటిక్స్, క్లబ్ క్రికెట్ ఆటల్లో మంచి ప్లేయర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. 20వ ఏట ఓ వ్యాధి సాగర్ జీవితాన్ని చీకటిమయం చేసింది. క్రికెట్‌లో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావిస్తే ఓ రోజు మ్యాచ్ ఆడుతుండగా తన లోపం బయటపడింది. రోజూ బ్యాటింగ్ చేస్తున్నపుడులా కాక బంతి సరిగ్గా కనిపించలేదు. ఇలా రెండు మూడు బంతుల్ని మిస్ అయ్యాయి. కళ్ల సమస్య వచ్చిందని అర్థమయ్యాక వైద్యుల్ని సంప్రదించాక అరుదైన జన్యు సంబంధిత స్టార్‌గార్డ్స్ వ్యాధి వచ్చిందని తెలిసింది. కొంత కాలానికే కంటి మచ్చ వల్ల చూపు మందగించి తీవ్ర దృష్టి సమస్యకు గురయ్యాడు. చదువుకు బ్రేక్ పడింది. తాను ఇష్టపడే డ్రైవింగ్ మాటే లేదు. ఎవరో ఒకరి తోడు లేకుండా బజారుకెళ్లి రావడం కష్టమని అనుకున్నారు చాలామంది. చూపు సన్నగిల్లినా జీవితంపై, అభిమాన ప్రాణమనుకున్న క్రీడారంగంపై పట్టు కోల్పోలేదు. ఎప్పుడు బయటకు అడుగు పెట్టినా క్యాబ్ మాట్లాడుకున్నావా అనే సన్నిహితుల మాట ఆయన బలహీనతను మరింత పెద్దగా చూపించేది. ఆ మాటను ఇక వినకూడదని, తన బలహీనతను, లోపాన్ని తరమాలని సైక్లింగ్‌పై దృష్టి పెట్టాడు. మనోబలం ముందు శారీరిక వైకల్యం ఎలాంటి అవరోధాన్నీ కలిగించలేదని రుజువుచేసాడు సాగర్. తక్కువ సమయంలోనే సైక్లిస్ట్‌గా ఆరితేరిన సాగర్ ఒక బృందంతో కలసి నీలగిరి ఘాటీల్లో సైకిల్ యాత్ర చేశాడు. మార్గానికి సంబంధించిన సమాచారం, హెచ్చరికలు తెలిపే జీపీఎస్ ఆధారిత వస్త్రాల్ని (జెర్సీ కోట్) ధరించి యాత్ర సజావుగా సాగేలా ప్లాన్ చేశారు. తన సొంత ప్రాంతం నుంచి నీలగిరులకు 900 కి.మీ. ప్రయాణించాల్సి వుంది. ఈ దూరాన్ని కేవలం ఏడు రోజుల్లో పూర్తి చేసుకుని విజేతగా నిలిచాడు.

స్నేహితురాలు తోడుగా...

ఇక్కడితో సాగర్ ప్రయాణం ఆగిపోలేదు. తర్వాత సాగర్ లక్ష్యం బోస్టన్ మారథాన్. నిర్ణీత కాలముండే ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మారథాన్ పోటీలో కేవలం పది శాతం మంది మారథానర్లే అర్హత సాధించగలరని నిపుణులంటారు. అలాంటిది సాగర్ బెహాతి దృష్టి లోపంతోనే ఆ ఫీట్ సాధించి రికార్డు సృష్టించాడు. అంతకు ముందు ప్రవేశ మారథాన్ 42.3 కి.మీ. దూరాన్ని 3 గంటల 6 నిమిషాల్లో పూర్తిచేసి రాబోయే ఏప్రిల్‌లో నిర్వహించనున్న బోస్టన్ మారథాన్ పరుగు పోటీల్లో అవకాశాన్ని దక్కించుకున్నాడు. ఎదుట నుంచి స్నేహితుడు వెళ్లినా గమనించలేని దుస్థితిలో ఉన్న సాగర్‌కు తన కాలేజీ స్నేహితురాలు బోస్టన్‌లో నివసిస్తున్న దేవికా నారాయణ్ గైడ్‌గా ఉంటోంది. ఇద్దరూ కలసి అంధులు, దృష్టిలోపాలున్న వారి కోసం నిధుల్ని సేకరించేందుకు బోస్టన్ చాలెంజ్ తీసుకున్నారు. మసాచ్యూసెట్స్ అంధుల సంఘంతో కలసి పనిచేస్తూ తనలాంటి వాళ్లు రహదారులు, పబ్లిక్ రవాణాలను ఎలా ఉపయోగించాలి, పని చోట ఎలా నెగ్గుకు రావాలనే విషయాలపై కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు. అక్కడి జ్ఞానాన్ని దేశానికి తీసుకొచ్చి స్వచ్ఛంద సేవ చేయాలని తపన పడుతున్నాడు. విభిన్న ప్రతిభావంతుల్లో క్రీడా స్ఫూర్తి రగిలేలా ప్రయత్నిస్తున్నాడు.

ఇండెక్స్

రాజకీయ ఉద్దేశభక్తి

ప్రత్యేకం..................3
భారత్‌లో ఆఫ్రికా..!
స్టార్........4
దంగల్ గెలిచింది
నవ్వుల్ పువ్వుల్......... 5
వింత లోకం...........10
గుహలో పదేళ్లుగా..
ప్రత్యేకం............... 11
అధ్యయన సంధ్య
ఈఎమ్మెస్ అకాడెమీ
కవిత్వమ్...............14
పూలు రాలుతూనే ఉన్నాయి



అట్టమీది కథ...6

నా కళ్లతో - 12
అమ్మ చూపిన ప్రపంచం
తెలుసా....................15
పూల లోకం
కథ..... 16
అనగనగా ఓ కూరలమ్మ
రుచి.........................21
మటన్ నిహారి
బాల నేస్తాలు.............23
అతిపిన్న నావికుడు
పద వికాసం.....
....24

ఆకట్టుకున్న అట్టమీది కథ

ఆశలు, ఆశయాలని నెరవేర్చుకుంటూ జీవితంలోని సమస్యలను అధిగమిస్తూ సంతృప్తిగా ఎలా జీవించాలో తెలిపిన అట్టమీది కథ 'మరో అడుగు పదండి ముందుకు' మాకు కొత్త స్ఫూర్తిని అందించింది. సరదాగా ప్రపంచాన్ని చుట్టొచ్చే వారు వున్నా సమాజం కోసం యాత్ర చేసేవారు అరుదుగా వుంటారు. నాగరిక ప్రపంచంలోనూ అనాగరిక జీవనాన్ని గడుపుతున్న వారి వాస్తవ జీవనాన్ని ఈ సమాజానికి తెలిసేలా ఓ వాస్తవ యాత్ర చేస్తున్న పాస్కల్ మన్నార్‌కి హ్యాట్స్ ఆఫ్. న్యూ ఇయర్ స్పెషల్ చాక్లెట్ రుచులు బాగున్నాయి. 56 మాటల మాటగాడి గురించి తెలుసుకుని ఒక కొత్త భాష నేర్చుకోవాలనుకున్నాం. జుత్తులో విరబూసినా, గుచ్చంలోకి చేరినా, గుమ్మాలకి చుట్టుకున్నా, వేదికలా పరుచుకున్నా కుసుమాల అమరిక ఒక గొప్ప కళే. వివిధ దేశాల్లో పలు రూపాల్లో విరబూస్తున్న పూబాలల కళా చిత్రాలు చూపు తిప్పుకోనీకుండా చేశాయి. ప్రియమైన ఆనందం, నేలచిత్రాలు, స్కిర్కోనా ప్రపంచం ఆకట్టుకున్నాయి. హైవే మత్తు వదిలించాడు, కవిత్వమ్, నవ్వుల్ పువ్వుల్ బాగున్నాయి.

- హరిత ప్రియ, విజయవాడ.

కొత్త విషయాలు తెలుసుకున్నాం

స్నేహ సంచికలో ప్రచురించిన ఎన్ని క్రిస్మస్‌లో అట్టమీది కథను రచయిత అందించిన తీరు బాగుంది. క్రిస్మస్ ఎలా ఏర్పడింది ఏ దేశంలో ఏ రకంగా జరుపుకుం టున్నారు. సాంప్రదాయంగా ఎలా మారింది, అందరూ ఒకరి ఇళ్లకు ఒకరు వెళ్లి బహుమతులు పంచుకోవడం, అలాగే క్రిస్మస్ తాతను చూసి పిల్లలు సంబర పడడం, తను తెచ్చే బహుమతు లను చూసుకొని సంబర పడడం, క్రిస్మస్ కేక్, క్రిస్మస్ చెట్టు వాటి ప్రాధాన్యతలను తెలియచేయడం చాలా బాగుంది. ఈ పండుగ గురించి తెలీని వారు తెలుసుకోవాల్సిన ఎన్నో విషయాలని మీ ద్వారా తెలుసుకున్నాం. మన దేశంలో క్రిస్మస్‌ని అన్ని ప్రాంతాల్లో ఎలా జరుపుకుంటున్నారనే విషయాలన్నీ చక్కగా వివరించినందుకు అభినందనలు.

- కె.సంతోష్, విశాఖపట్నం.

ఓ పెళ్లి...90 ఇళ్లు

ఒక ఉన్నత కుటుంబంలో వున్న వారు వారి పేరు ప్రతిష్టతకు తగ్గట్టుగా పెళ్లి చేసి చాలా సంతోషపడతారు. కానీ అజయ్ మనోత్ మాత్రం కూతురు పెళ్లికి మురికి వాడల్లో నివసిస్తున్న పేదవారికి ఇళ్లు నిర్మించి ఇచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. డబ్బు వృద్ధాగా ఖర్చు పెట్టకుండా చాలా మంచి నిర్ణయం తీసుకోవడం అభినందనీయం. సాహసం చేసే పట్టుదల వుంటే ఏదయినా సాధించవచ్చు అనే విషయాన్ని తెలియజేస్తున్న వీల్ చెయిర్‌ను పర్వత మెక్కించి మమ్మల్ని ఆకట్టుకుంది.

- పాఠకులు, గాజువాక

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ-520002.
మెయిల్ అడ్రస్: snehaweekly.praja@gmail.com



భారత్‌లో ఆఫ్రికా ..!

దేశమంటే మట్టి కాదోయ్ మనుషులోయ్ అన్నారు. మరి అలాంటి మనుషుల్లో వేర్వేరు జాతులు, సంస్కృతులుంటాయి. అవి పూర్తి దేశీవి అయి ఉంటాయి. పరదేశాల కలబోతవై అయి ఉంటాయి. పూర్తిగా భిన్నమైనవి చాలా అరుదుగా ఉంటాయి. అవి దేశంలో సమైక్యమై మరింత ప్రత్యేకతను, విలక్షణతను పంచుకుంటాయి. అలాంటి తెగల్లో సిద్దీలు ఒకరు. ఆఫ్రికాకు చెందిన పూర్వజాతులు వీరు. దేశంలో దాదాపు 55 వేల మందికి పైగానే ఉన్నారు. వీరి జీవనశైలి, ఆహార్యం, ఆచార వ్యవహారాల్లో భారతీయత ఉట్టిపడుతుంది. 750 ఏళ్ల క్రితమే ఇక్కడికి వచ్చారని తెలుస్తోంది. శతాబ్దాలు గడిచిపోతున్నా తమ మూలాల్ని విడవని ఈ ఆఫ్రికన్లు భారతీయులుగా జీవనం సాగిస్తూనే తమ పూర్వీకుల భూమికి వెళ్లొస్తుంటారు. తమ సొంత భాష స్వాహిలీ అయినా ఎక్కువగా ఇక్కడి ప్రాంతీయ భాషల్లో మాట్లాడుతూ తమ పదాల్ని 'ధమాల్'మని కలిపేశారు. వీరి గురించి ఆసక్తికర వివరాలు...

సబ్‌సహారా ఆఫ్రికాలోని బంటు ఆదిమ తెగలోని 300పైగా ఉపతెగల్లో సిద్దీలు ఒకరు. పోర్చుగీస్ వ్యాపారులు, అరబ్బు రాజుల ద్వారా బానిసలుగా చాలా ఏళ్ల క్రితమే వీరు భారత్‌లోకి అడుగుపెట్టినట్టు చరిత్ర ఆధారాలున్నాయి. ఆఫ్రికా మూలాల్ని కలిగున్న సిద్దీలు భారత్‌లోని కర్నాటక, గుజరాత్, మహారాష్ట్ర, గోవా, తెలంగాణ రాష్ట్రాల్లో వున్నా కర్నాటకలోని ఎల్లాపూర్, హలియాల్ సిర్సి, దన్దెలి ప్రాంతాల్లో వీరి స్థానికత ఎక్కువగా కనిపిస్తుంది. గుజరాత్‌లోని జున్నాగఢ్ ప్రాంతంలో కూడా కొన్ని సిద్ది సమూహాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పోర్చుగీస్, బ్రిటీష్ వారి ద్వారా భారత ఉప ఖండంలోని వివిధ ప్రాంతాల్లో బానిసలుగా వీళ్లు ప్రవేశించారనే కథనంతో పాటు పూనాగఢ్ రాకుమారుడు ఆఫ్రికా ఖండంలో పర్యటించినపుడు ఒక ఆఫ్రికన్ యువతిని వివాహం చేసుకోవడం ద్వారా తనతోపాటు వచ్చిన 100 మంది సేవకులు గుజరాత్‌లోని సిద్ది తెగకు పూర్వీకులనే భిన్న కథనాలు ప్రచారంలో వున్నాయి. అరబ్బు రాజుల ద్వారా గుజరాత్, సిలోన్, పాకిస్తాన్‌లో ప్రవేశించిన వారికి హబ్షిస్, కాఫిర్, షీడిస్ అనే పేర్లున్నాయి. పోర్చుగీస్ వ్యాపారులు భారత్‌ని విడిచి వెళ్లినా వారి ద్వారా వచ్చిన సిద్ది తెగలు మాత్రం భారత ఉపఖండంలోనే వుండిపోవడంతో ఇక్కడి స్థానికులుగా వుంటున్నారు. 18వ శతాబ్దంలో ప్రవాస అరబ్ సిద్దీల ద్వారా ఏర్పడిన సిద్ది సంఘం ఒకటి నిజాం నవాబుల ఆస్థానంలో పనిచేసేవారనే కథనాలు ప్రచారంలో వున్నాయి. గుజరాత్‌లోని గిర్ నేషనల్ పార్క్, వన్య ప్రాణిసంరక్షణా కేంద్రం పరిసరాలతోపాటు కర్నాటకలోని ఎల్లాపూర్ అటవీ ప్రాంతాల్లో సిద్దీ తెగకి చెందినవారిని ఎక్కువగా గుర్తించడంతో అరబ్బులు, పోర్చుగీస్ వర్తకుల ద్వారా వీరు అనేక ప్రాంతాలకి చేరుకున్నారనే కథనాలు బలపడ్డాయి. ప్రస్తుతం భారత్‌లో 55 వేలకు పైగా వున్న వీరికి ప్రధాన ఉపాధి వ్యవసాయం. కర్నాటకలోని తవర్‌గట్టా గ్రామంలో వ్యవసాయాధారిత జీవనాన్ని గడుపుతున్న ఈ తెగల్లో ఎక్కువ మంది క్యాథెలిక్ క్రైస్తవులుగా వుంటే మరి కొందరు ఇస్లామ్, హిందూ మతాల్లో కొనసాగుతున్నారు. స్త్రీలు ఎక్కువగా ఇంటి పనులకే పరిమితమవుతుంటారు. గ్రామీణ పాఠశాలల్లో ఈ తెగ పిల్లలు చదువుకుంటున్నా వీరికి జంకు ఎక్కువ. కొత్తవారిని చూడగానే ఇళ్ల నుండి బైటికి రానివారు కొందరైతే మరి కొందరు చిన్నారులు పెద్దగా ఏడుపులంకించుకుంటారు. వ్యవసాయేతర వృత్తుల్లో కొనసాగుతున్న సిద్దీ తెగకి చెందిన యువకుల్లో కొందరు హిందీ, మరాఠీ, కొంకణి భాషల్ని అనర్గళంగా మాట్లాడగలరు. రగ్బీ క్రీడలోనూ సిద్దీ తెగకి చెందిన యువకులు రాణిస్తున్నారు. ఆహార్యం, సంప్రదాయాల్లో భారతీయత ఉట్టిపడినా నల్లని మేనిఛాయ, ఉంగరాల జుత్తుతో కనిపించే వీళ్లను చూసేవాళ్లు ఆఫ్రికా నుంచి వచ్చిన పర్యాటకులేమో అని భ్రమ పడతారు. దాదాపు శతాబ్దాలుగా భారత్‌లోనే వీరి మనుగడ కొనసాగుతున్నా రూపంలో ఏ మార్పు రాకపోవడానికి ఒక ప్రధాన కారణం లేకపోలేదు.

ఆహారం, వృత్తి, స్థానికతల్లో కొన్ని తేడాలున్నా ఈ తెగకి చెందిన పురుషులు అదే తెగ యువతిని మాత్రమే వివాహం చేసుకోవాలనే కట్టుబాటుని పాటిస్తుంటారు. అందుకే వీళ్ల పూర్వీకుల జన్యుపరమైన లక్షణాలే వీరిలోనూ కనిపిస్తాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో గిర్ ప్రాంతంలో వుండే ఈ తెగలు చేసే నృత్యాలు, వస్త్రధారణ దక్షిణ ఆఫ్రికా సంస్కృతిని అద్దంపడుతుంది. పర్యాటకులు ఎక్కువగా సందర్శించే కాలంలో ఆఫ్రికా సాంప్రదాయ నృత్య ప్రదర్శనల ద్వారా కాస్త ఎక్కువ ఆదాయాన్ని గడించినా సాధారణ రోజుల్లో వీళ్ల దుర్భర జీవితాన్నే గడపాల్సి వస్తోంది. ఆఫ్రికా జాతి వాసులతో భారత్‌లో స్నేహం చేయాలనుకుంటే కర్నాటకలో సిద్దీ తెగ గ్రామంగా పేరొందిన తవరగట్టాని వెళ్లాల్సిందే. కనుచూపు మేరలో పచ్చని పొలాలతో ఎంతో ఆహ్లాదకరంగా వుంటుంది ఆ ప్రాంతం. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయంతో రెండు పూటలా కడుపు నింపుకోవడం కూడా వీరికి కష్టమౌతోంది. సిద్ది తెగలు సొంతగా ఏర్పరుచుకునే మట్టి ఇళ్లలోనే నివాసం వుంటున్నా ప్రభుత్వం ద్వారా కనీస సదుపాయాలని కూడా అందుకోలేకపోతున్నారు. ప్రభుత్వం నుంచి సరైన గుర్తింపు లేని కారణంగా వీరు స్థానికత సమస్యని ఎదుర్కొంటున్నారు. తీవ్ర పేదరికాన్ని కలిగున్నా చెదరని చిరునవ్వుతో కొత్త వారికి ఆతిథ్యం ఇచ్చే సిద్దీ తెగ ఉదారత, జీవనం నేటి నాగరిక సమాజంలో ఎందరికో ఆదర్శనీయం.

- శారద

దంగల్ గెలిచింది

అమీర్‌తో తలపడిందో అమ్మాయి. కొంత వరకు గెలిచింది కూడా. అది సినిమాలో అయితే దంగల్ తండ్రితో తలపడే సన్నివేశంలో. అదే నిజ జీవితంలో అయితే మిస్టర్ పర్‌ఫెక్ట్ విలక్షణ నటుడైన స్టార్ హీరోతో నటనలో. ఆమె 'దంగల్' చిత్రంలో గీతా ఫోగట్ పాత్రలో మన ముందుకు వచ్చిన హైదరాబాదీ ఫాతిమా సనా. దంగల్ కోసం అమీరే మల్లయుద్ధం నేర్చుకున్నాడు రూపం మార్చుకున్నాడు అనేపుడు ఈ అమ్మాయి గురించి కూడా మాట్లాడుకోవాలి. వచ్చీ రాగానే డీ-గ్లామర్ రోల్‌లో మెప్పించడమే కాకుండా అసలైన రెజ్లర్‌గా ఓ పట్టు పట్టింది. బాల నటి కూడా అయిన ఫాతిమా ఇప్పుడో రియల్ హీరోయిన్.

1992లో హైదరాబాద్‌లో పుట్టింది ఫాతిమా సనా. తండ్రి విఫాన్ శర్మ, తల్లి రాజ్ తబసూన్. పూర్తి పేరు ఫాతిమా సనా షేక్. ముద్దుగా ఫాతీ అంటారు.

- ఫాతిమా కుటుంబం ముంబైలో స్థిరపడటంతో తన విద్యాభ్యాసమంతా అక్కడే జరిగింది. హైస్కూల్ విద్యను సెయింట్ జేవియర్‌లో, కాలేజీ విద్యను జుహూలోని మిథిభాయ్ కాలేజ్‌లో పూర్తి చేసింది.
- ఆమె మంచి ఫొటోగ్రాఫర్ కూడా.
- ఫాతిమా ఐదేళ్ల వయస్సులోనే బాలీవుడ్ చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది.
- ఫాతిమా కమల్‌హాసన్ దర్శకుడిగా నటుడిగా చేసిన 'చాచీ 420' చిత్రంలో కమల్, టబుల కూతురు భారతి పాత్రలో నటించింది.
- బాలీవుడ్ సినిమాల్లోనే కాక అనేక టెలివిజన్ సీరియల్స్‌లోనూ నటించింది ఫాతిమా.
- 2001లో షారుక్ ఖాన్, జుహీ చావ్లా జంటగా నటించిన చిత్రం 'వన్ 2 కా 4' చిత్రంలో జాకీ ష్రాఫ్ కూతురిగా నటించి అందరి దృష్టిని ఆకర్షించింది.
- 2008లో భారతీయ నాటక చిత్రం 'తహన్'లో జోయా పాత్రలో నటించింది. బిట్టు బాస్ (2012) అనే హాస్య చిత్రం, ఆకాష్ వాణి (2013) వంటి వాటిలో చిన్న చిన్న పాత్రలు చేసింది.
- ఫాతిమా గొప్ప నటి కావాలనుకున్నా అవకాశాలు రాకపోవడంతో చిత్రరంగంలో నటించాలనే కలను వదిలి చివరకు ఫొటోగ్రాఫర్‌గా కెరీర్‌ను మార్చుకుంది. రెండు వాణిజ్య ప్రకటనలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసింది.
- సినీ అవకాశాలు లేని సమయంలో 'దంగల్' ఆడిషన్ గురించి తెలుసుకుని ప్రయత్నం చేస్తే తప్పేముందని తన ఫొటోలు పంపింది.
- ఈ అవకాశం కోసం 'మసాన్', 'హరామ్‌ఖోర్', 'లలా ల్యాండ్' చిత్రాల నటి శ్వేతా త్రిపాఠి కూడా ప్రయత్నించింది.
- ఆరు రౌండ్ల ఎంపికలో నెల రోజుల తర్వాతగానీ తనని రెజ్లర్ గీత ఫోగట్ పాత్ర కోసం ఎంపిక చేశారని తెలిసింది. ఫాతిమా ఆనందానికి అవధుల్లేవు. కానీ సూపర్‌స్టార్ అమీర్ ఖాన్‌తో కలిసి నటించడమంటే అదో మంచి అవకాశమే కాక నటన పరంగా ఓ చాలెంజ్.
- ప్రముఖ భారత మల్లయోధుడు ద్రోణాచార్య అవార్డు గ్రహీత మహావీర్ సింగ్ ఫోగట్ జీవిత కథ ఆధారంగా తీసిన 'దంగల్' చిత్రంలో మహావీర్‌గా నటించిన అమీర్‌కు కూతురు గీతా ఫోగట్ పాత్ర చాలా కీలకమైంది. ఇంచుమించు కథంతా ఆ పాత్రతోనే నడుస్తుంది.
- దేశానికి రెజ్లింగ్‌లో 2010 కామన్వెల్త్ క్రీడల్లో బంగారు పతకం అందించిన మొదటి మహిళా కుస్తీ క్రీడాకారిణి గీతా ఫోగట్‌లా కనిపించాలంటే మల్ల యుద్ధంలో నైపుణ్యమూ ఉండాలి.
- మొదట దర్శకుడి ద్వారా సినిమా గురించి తెలుసుకున్న ఫాతిమాకు అంత కష్టం ఉండదనుకుంది. కానీ తన పొడవాటి జుట్టు కత్తిరించుకోవాలని, కండలు పెంచాలని, లావు కావాలని చెప్పడంతో నిరుత్సాహపడినా వెనుకంజ వేయలేదు. కఠినమైన శిక్షణ తీసుకుంది.
- ఇసుకలో మల్ల యుద్ధం చేసేటప్పుడు కళ్లలో దుమ్ము పడితే ఆ మంటకు తట్టుకోలేక పెద్దగా అరిచేసేది. రింగులో పోటీ పడుతున్నప్పుడూ ఎన్నో దెబ్బలు తగిలేవి. ఒకసారి కుస్తీ సన్నివేశం రిహార్సల్ సమయంలో తన ఎడమకాలి మడమ దగ్గర కీలు విరిగింది.
- ఆ శ్రమంతా వృథా కాలేదు. దంగల్ ఆమెకు మంచి స్టార్‌డమ్ తెచ్చిపెట్టింది. అందం, అభినయంలోనే కాదు హీరోయిక్ పాత్రలకూ నప్పుతుందనే విషయం ఆమెకు అవకాశాల్ని పెంచుతున్నాయి. మంచి డ్యాన్సర్ కావడం కూడా కలసి వస్తుంది.
- దంగల్ సినిమాలో ఎక్కువ డైలాగులు హర్యాన్వీ భాషలో ఉన్నందున యాసపై పట్టు కోసం చాలా కష్టపడింది.
- .బౌట్‌లో తలపడే సన్నివేశాల్లో అమీర్‌ను మించిపోయింది.
- గీతా చెల్లెలు బబితాగా నటించిన సాన్యా మల్హోత్రాతో మంచి స్నేహాన్ని కొనసాగిస్తోంది ఫాతిమా. ఈ మధ్యే ఫాతిమా పుట్టిన రోజు సందర్భంగా సాన్యా దంగల్ థీమ్ ఉన్న కేక్‌ను బహుమతిగా ఇచ్చి వేడుక చేసింది.
- కమల్‌తో నటించినప్పుడు తను చాలా చిన్నదైనందున సరిగా గుర్తులేదట. ఇప్పుడు అవకాశం వస్తే అప్పటి కంటే మంచి పేరు వచ్చేలా నటిస్తానంటోంది.
- ఫాతిమాకు ఫొటోగ్రఫీతో పాటు స్కేటింగ్ అంటే చాలా ఇష్టం.
- నటులలో షారుక్ ఖాన్, ప్రియాంకా చోప్రా, దీపికా పదుకునె, ప్రీతి జింటా, చిత్రాలలో హాలీవుడ్ చిత్రం 'అమెరికన్ సైకో' ఇష్టమట.
- బ్రియాన్ వీస్ రచనలంటే ఇష్టం. 'హోన్లీ లవ్ ఈజ్ రియల్', 'మెనీ లైవ్స్ మెనీ మాస్టర్స్' అందులో ముందుంటాయి.



నవ్వుల్ - పువ్వుల్

కిసుక్కు

పాసింజర్ : టైమ్‌టేబుల్ ఉండి ఏం లాభం చించేయండి... రైలెప్పుడూ ఆలస్యంగానేగా వచ్చేది.

స్టేషన్ మాస్టర్ : ఆ పట్టిక లేకపోతే ఆలస్యంగా వస్తున్నట్టు నీకు ఎలా తెలుస్తుంది.

చిటికెలో మాయం

సుబ్బారావు : ఏ జబ్బుకైనా మందిచ్చానంటే ఐదు నిమిషాలకే మాయం.. అన్నాడని ఆ డాక్టర్‌కి పది వేలు ఫీజిచ్చా...

రామయ్య : మరి నీ మొండి రోగం మాయమైందా!

సుబ్బారావు : వాడు మాయమయ్యాడు..



పోయిన ప్రాణం

రాము : సోమూ! చనిపోయిన వారికి ముక్కులో దూది ఎందుకు పెడతారు?

సోము : మళ్లీ గాలి పీల్చుకుని బతికిపోకుండా!

కుక్కకాటు

ఒక దుకాణానికి వెళ్లిన వెంగళప్పకి అక్కడో కుక్క కనిపించింది.

వెంగళప్ప : మీ కుక్క కరుస్తుందా...?

దుకాణదారు : మా కుక్క ఎవర్నీ కరవదు....

వెంగళప్ప : అంటే దాన్ని నిమిరితే కరుస్తుందా!?

దుకాణదారు : కరవదు...

వెంగళప్ప : మరి నన్ను ఇంతలా కరిచిందేంటి...?

దుకాణదారు : అది మా కుక్క కాదు!

కిసుక్కు చిత్రం

మతిమరుపు

ఆటోడ్రైవర్ : సారీ సార్... ఆటో నడిపినప్పుడు మీటర్ వేయడం మర్చిపోయా..

అప్పారావు : పర్వాలేదు. పొరపాటు ఎవరైనా చేస్తారు. ఇంటి దగ్గర బయలుదేరినప్పుడు నేనూ పర్సు పెట్టుకోవడం మర్చిపోయా!

ఆటంకం

సంతోష్ : అదేంటీ! మ్యాచ్ అంత ఆసక్తిగా సాగుతుంటే మధ్యలో లేచి వెళ్లిపోతున్నావ్?

రవి : పెళ్లికి వెళ్లాలి!

సంతోష్ : నువ్వు వెళ్లకపోతే పెళ్లి ఏమైనా ఆగిపోతుందా?

రవి : అగుతుంది. అది నా పెళ్లే కాబట్టి..

సంతోష్ : ఆ...

నాకు నచ్చిన కార్టూన్

ఆర్టిస్ట్ : స్టీవ్ కట్స్ (క్రెడిట్)

సేకరణ - లక్ష్మణ్, విజయవాడ



రాజకీయ ఉద్దేశభక్తి

- తెలకపల్లి రవి

నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జనవరి 23న దేశభక్తి దినోత్సవం జరపడం గత ఐదారు సంవత్స రాలుగా ఆనవాయితీగా వస్తున్నది. దీని తర్వాత మూడు రోజులకు అంటే 26న గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డే) జరుగుతుంది. మామూలుగా అయితే నివాళులు పునరంకితాలతో సరిపోయే ఈ సందర్భాలు ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత కొత్త అర్థం సంతరించుకుంటు న్నాయి. ఏడాది పొడుగునా ఏదో ఒక ఈవెంట్ జరిపి కొత్త క్యాప్షన్‌తో దేశభక్తిని కూరడం పాలక పక్షమైన బిజెపికి దాన్ని వెనక నుండి నడిపించే సంఘ పరివార్ సంధాత ఆరెస్సెస్‌కు పరిపాటిగా మారింది. వీటి వెనుకున్న రాజకీయ ఉద్దేశాలపై ఈ వారం అట్టమీది కథ.

ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేదాకా ప్రతిదాన్నీ దేశభక్తి జాతీయత అంటూ వూదరగొట్టడం నిత్యకృత్యమైంది. అందులోనూ నేతాజీని ఈ ప్రచారంలో పెద్ద సాధనంగా చేసుకోవడం మోడీ వచ్చాక బాగా పెరిగింది. గత రెండేళ్లలోనూ ఆయన పుట్టిన రోజున రహస్య ఫైళ్లను విడుదల ప్రహసనం చూశాం. నేతాజీ చాలా కాలం బతికే వున్నట్టు ఆనాటి సోషలిస్టు సోవియట్ యూనియన్ ఆయనను హతమార్చినట్టు ఏవేవో సందేహాలు పెంచడానికి సంఘ పరివార్ అనుకూల శక్తులు చేయని ప్రయత్నం లేదు. ఆఖరుకు ఆయన కుటుంబ సభ్యులే విభేదిస్తున్నా ప్రధాని పెద్ద ప్రచారంతో ఫైళ్ల విడుదల సాగిస్తూ వచ్చారు. నేతాజీ కుటుంబ సభ్యులను విందుకు ఆహ్వానించి దాన్ని కూడా రాజకీయ సందర్భంగా మార్చారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్టు ఇవన్నిటి తర్వాత కూడా నేతాజీకి సంబంధించి ఒక్క చిన్న విషయం కూడా కొత్తగా చెప్పింది లేదు. అయినా సరే ఆ వ్యూహం కొనసాగిస్తున్నారంటే స్పష్టమైన రాజకీయ కారణాలున్నాయి. ఈసారి కోల్‌కతాలో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ... 1941లో దేశం నుంచి తప్పించుకోవడానికి నేతాజీ ఉపయోగించినట్టు చెబుతున్న కారును విడుదల చేశారు. నిజంగా అదే కారా కాదా అన్నది కూడా సందేహంగానే వున్నా ఏదో ఒక కొత్త ప్రచారం కావాలి గనక చేసేస్తున్నారు. దేశ్ ప్రేమి దినోత్సవాన్ని ఆ రోజున ఆర్భాటంగా తమ రాజకీయ అవసరాలకు తగిన ప్రసంగాలు ప్రవచనాలు వినిపించబోతున్నారు. పారా హుషార్! గత ఆగష్టు 15న జాతీయ జెండా దినోత్సవం అంటూ దేశమంతా త్రివర్ణ పతాకాలతో వూరేగడం కూడా ప్రజలకు గుర్తుండే వుంటుంది. '70 సాల్ ఆజాదీ యాద్ కరో కుర్బానీ' అంటూ ప్రధాని మోడీ ఉత్తర ప్రదేశ్‌లో పెద్ద ప్రసంగమే చేశారు. యురీ ఘటనల తర్వాత దేశభద్రత దేశభక్తి అంటూ నడిపిన తతంగం ఎవరూ మర్చిపోలేరు. ఆ సమయంలో ఎవరు ఏం మాట్లాడినా దేశద్రోహ ముద్ర వేసి రభస చేశారు. దానికన్నా ముందే రచయితలపై వేట, అసహన రాజకీయాలు, హత్యలూ, హెచ్‌సియు నుంచి జెఎన్‌యు వరకూ విద్యార్థులపైన దళిత మైనార్టీలపైన నిందారోపణలతో దేశమే కల్లోలితమైంది. మామూలుగా దేశభక్తి అనేది ప్రజలందరినీ ఐక్యం చేసి నడిపిస్తుంది. స్వాతంత్ర్యం, సార్వభౌమత్వం, సమానత్వం లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి నినాదాలతో నడిపిస్తుంది. కాని మోడీ మార్కు దేశభక్తి పూనకం ద్వేషయుక్తిగా మారడం విడ్డూరం. ఒక దశలో ఇది ఎంత వరకూ పోయిం దంటే సిపిఐ నాయకుడు డి.రాజా కుమార్తె జెఎన్ యు నిరసనల్లో పాలుపంచుకుంది గనక ఆయన దేశభక్తుడైతే ఆమెను కాల్చిపారేయాలని బిజెపి నేత హెచ్.రాజా అర్థం లేని వాదన చేశారు. ఇదే నిరసనను బలపర్చిన సిపిఎం కార్యదర్శి సీతారాం ఏచూరిని కూడా జాతి వ్యతిరేకి అని తూలనాడాడు. మతతత్వ రాజకీయాలు అధికార పాచికల పర్యవసానమిది. అందులోనూ స్వాతంత్ర్య పోరాటంతో ఏ మాత్రం సంబంధం లేని ఆరెస్సెస్ కనుసన్నల్లో నడిచే ఈ ప్రభుత్వం నుంచి ఇంతకన్నా భిన్నమైన పోకడ ఆశించడం కూడా అత్యాశే. దేశ స్వాతంత్ర్య సేనానిగా జాతిపితగా పేరొందిన గాంధీజీని హత్య చేసిన గాడ్సేను దేశభక్తుడుగా భావించే వారు బిజెపి ఎంపీలుగా వున్నప్పుడు ఇదేం పెద్ద ఆశ్చర్యం?

కితాబు అవసరం లేదు

మరో విచిత్రం జాతీయ గీత పురాణం. దేశంలోని వాతావరణానికి తగినట్టే సుప్రీం కోర్టు సినిమా థియేటర్లలో జాతీయ గీతం వేయాలని అప్పుడు అందరు లేచి నిల్చుని గౌరవం చూపాలని ఆదేశించింది. క్రికెట్ దేశభక్తిలాగే ఈ సినిమా దేశభక్తి కూడా విచిత్రమే. రకరకాల మసాలా చిత్రాలూ క్రైమ్ థ్రిల్లర్లు భూత ప్రేత చిత్రాలకు ముందు ఈ జాతీయ గీతం వేయడం ఏం



గౌరవం? పోనీ వేస్తే ఎవరు ఏ పనిలో వున్నారో చూసుకోకుండా అందరూ లేచి నిల్చోకపోతే నేరం అంటే ఎలా? ఈ ఉత్తర్వు వచ్చిన తర్వాత ఒకటి రెండు చోట్ల తోటి ప్రేక్షకులు లేచి నుంచో లేదని మరింత ముదురు దేశభక్తులు దౌర్జన్యానికి దిగడం వివాదంగానూ మారింది. ఇక్కడ గుర్తించాల్సిందేమంటే బిజెపి ఆరెస్సెస్‌లు రాజ్యాంగ ధర్మంగా తప్ప రవీంద్రనాథ్ టాగూరు రాసిన జనగణమణ...ను గౌరవించేవి కావు. వందేమాతరం... వాటి వేదం. వారు అధికారంలో వున్న చోట తప్పనిసరి చేసింది వందేమాతరం తప్ప జనగణమన... కాదు. ఆ పాట బ్రిటిష్ చక్రవర్తిని ఉద్దేశించి రాసిందని అభాండాలతో పుస్తకమే వేశారు. అలాటి వారు హఠాత్తుగా జాతీయ గీతాన్ని గౌరవించే దేశభక్తులైపోయామంటున్నారు!

మోడీ సర్కారు నిరంతరం జపిస్తున్న ఈ కుహనా ఉద్దేశభక్తి' పాచికపై దేశ విదేశీ పత్రికల్లో మీడియాలో అసంఖ్యాకమైన విమర్శలు వచ్చాయి. నాయకులు, వ్యాఖ్యాతలు రచయితలు, మేధావులు, నటీనటులు కళాకారులు, అధికారులు వందల మంది మా దేశభక్తికి మీ కితాబులు అవసరం లేదని ధిక్కార స్వరం వినిపించారు. ఇదంతా తట్టుకోలేక ఆఖరుకు బిజెపిలో ఆరెస్సెస్ తరపున కార్యదర్శిగా వున్న రామ్ మాధవ్ కూడా ప్రతివారూ ప్రతిరోజూ దేశభక్తి నిరూపించుకోవలసిన అగత్యం లేదని గొంతు సవరించుకోవలసి వచ్చింది. అయితేనేం వారి ఉద్దేశం వేరు. కనకనే తాజాగా బిజెపి ఎంపీ పర్వేష్ వర్మ మేము దేశభక్తులం గనక ముస్లింలు మాకు ఓటు వేయరంటూ నోరు పారేసుకున్నారు!

నోట్లకై క్యూలు.. దేశభక్తా..!

అంతదాకా ఎందుకు? గతేడాది నవంబరు 8న అనర్థదాయకమైన నోట్ల రద్దు ప్రకటించిన ప్రధాని మోడీ విధిలేని పరిస్థితుల్లో బతుకు జీవుడా అంటూ ఎటిఎంల ముందు పడిగాపులు పడుతున్న భారతీయులంతా దేశభక్తికి ప్రతిరూపాలని, నిజమైన దేశభక్తి వుంటే అలాగే చేయాలని వింత వాదన చేశారు. అదే దేశభక్తితో పార్లమెంటులో ప్రసంగించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని కోరితే మాత్రం ససేమిరా ఒప్పుకోలేదు మరి! బిజెపి ద్వంద్వనీతికి దర్పణం పట్టే వ్యవహారమిది. ఒకే దేశం ఒకే జాతి ఒక ప్రజ అంటూ పైకి చెప్పడంలో ఒకే మతం ఒకే పార్టీ అన్న అదృశ్య స్వరం వుంది. మోడీ హయాంలో అది ఒకే నాయకుడు అన్న స్థాయికి దిగజారింది. నోట్ల రద్దును వ్యతిరేకించిన పాపానికి ప్రసిద్ధ మలయాళ రచయిత పి.టి. వాసుదేవన్ నాయర్‌పై దేశద్రోహ ముద్ర వేయడం ఇందుకు తాజా ఉదాహరణ. ఇలాటి బిజెపి చెప్పే దేశ్‌ప్రేమ దేశభక్తి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది.

అమెరికా పూజ

భారత దేశానికి శత్రువులు ఎవరంటే ముస్లిములు, క్రైస్తవులు, కమ్యూనిస్టులు అని నిర్వచించిన ప్రబుద్ధులు నిజమైన దోపిడీ శక్తుల నుంచి సామ్రాజ్యవాద ఆధిపత్యం గుప్పిటి నుంచి దేశాన్ని కాపాడతారను కోవడం భ్రమ. ఇప్పుడు రక్షణ రంగంలో అమెరికాకు ఉపగ్రహంగా దేశాన్ని మార్చేసిన ఒప్పందంపై మోడీ సంతకం చేయడంలోనే వారి రాజకీయ స్వభావం తేటతెల్లమవుతుంది. డొనాల్డ్ ట్రంప్ వికృత విధానాల పట్ల అందరూ ఆందోళన చెందుతుంటే హిందూత్వ శక్తులు మాత్రం ఆయన విజయానికి పూజలు చేయడం, ఆయన కూడా మోడీని మెచ్చుకోవడం కనిపించని బ్రహ్మముడిని పట్టిచూపిస్తుంది. పాకిస్తాన్ సైనిక రాజకీయ మతతత్వ కూటమి మన దేశానికి వ్యతిరేకంగా చేసే కుట్రలను చిత్తుచేయవలసిందే. కాని పాకిస్తాన్‌కు ప్రాణవాయువు సమకూర్చేది అమెరికా అయినప్పుడు దాంతో అంటకాగుతూ మనం సాధించేదేమిటి? ఒకప్పుడు బ్రిటన్, తర్వాత అమెరికా ప్రపంచాధిపత్యానికి కేంద్ర బిందువులుగా వున్నాయి. ఆ బ్రిటన్ కూడా బ్రెగ్జిట్ పేరిట అమెరికా పట్టు నుంచి బయటపడటానికి ప్రయత్నిస్తున్నది. అమెరికా అధ్యక్ష విజేత తమ మనుగడ కోసం ప్రపంచీకరణ సూత్రాలను ఖండిస్తున్నాడు. మనదేశంపై ఎంతో ప్రభావం చూపే హెచ్-1బి వీసా వంటి నిబంధనలు మారుస్తున్నారు. అయినా సరే ఇంతగా దేశభక్తి ఘోషించే ఈ ప్రభుత్వం అమెరికా తప్ప అన్యథా

బారిస్టర్ల బహుమానం

భారత రాజ్యాంగం ప్రజల దీర్ఘకాలిక స్వాతంత్ర పోరాట ఫలితమే. అయితే దాన్ని రూపొందించిన వారిలో అత్యధికులు న్యాయవాదులు కావడం ఒక విశేషం. రాజకీయంగానూ వారు ఉన్నత స్థాయి నాయకులే. రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, బి.ఆర్. అంబేద్కర్, కె.ఎం. మున్షీ అల్లాడి కుప్పుస్వామి వంటి సభ్యులందరూ బారిష్టర్లు కావడం గమనార్హం. అందుకే సర్ ఐవోర్ జెనింగ్స్ రాజ్యాంగ పరిషత్‌ను న్యాయవాదుల స్వర్గం అని అభివర్ణించారు. జయప్రకాష్ నారాయణ్ మరో కోణం నుంచి వ్యాఖ్యానిస్తూ.. స్పందన లేని లాయర్ల తతంగంగా రాజ్యాంగాన్ని వర్ణించారు. దేశం ఎలాంటి కల్లోలిత పరిస్థితుల్లో పుట్టిందో వారు చూడలేకపోయారని మౌలిక సంస్కరణలు చేయకపోతే లాభం లేదని అన్నారు. ఈ యాభై ఏళ్ళలో రాజ్యాంగాన్ని 284 సార్లు సవరించారు. కాని అశేష ప్రజల హక్కులు, స్వేచ్ఛలకు సంబంధించిన అనేక కొరతలు అలాగే మిగిలిపోయాయి. ధనస్వామ్య సమాజ అవసరాలను కాపాడానికి మాత్రం ఈ సవరణలలో అత్యధిక ప్రాధాన్యత లభించింది. శ్రామికవర్గ దృక్పథం నుంచి ప్రజాస్వామ్య పటిష్టీకరణ కోణం నుంచి చేయవల్సిన ముఖ్యమైన సవరణలు అలాగే మిగిలి ఉన్నాయి. అందులో పని హక్కును కల్పించడం, రాష్ట్ర ప్రభుత్వాల తొలగింపు అవకాశాన్ని నిరోధించడం, మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ వగైరాలు ఉన్నాయి. అయితే బిజెపి కూటమికి అలాంటి ఆలోచనలు లేకపోగా ఉన్న లౌకిక ప్రజాస్వామ్య పునాదులను దెబ్బతీయడమే లక్ష్యంగా ఉంది. అద్వానీ కూడా బారిష్టరే అయినప్పటికీ విశ్వాసం కోర్టు తీర్పుకు అతీతమనే నినాదంతో బాబ్రీ విధ్వంసం జరిపించాడు. ఇప్పుడు హిందూత్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదిస్తున్నాడు. పైన చెప్పిన బారిష్టర్లకు ఆయనకు అదే తేడా. ఈ ప్రమా దాన్ని గుర్తించకుండా కొంతమంది మైనారిటీ విద్యా సంస్థలు లేదా దళితుల రిజర్వేషన్లు సమానతా సూత్రానికి విరుద్ధమన్నట్లు మాట్లాడటం విడ్డూరం.

శరణం నాస్తి అంటూ ఆ అమెరికాకే తోకగా వ్యవహరిస్తున్నది. దేశంలోనూ కార్పొరేట్ శక్తుల ప్రాబల్యం పెంచే సరళీకరణ విధానాలు ఎన్నడూ లేనంత పరాకాష్టకు చేరుస్తున్నది. దేశంలో ఒక్క శాతం మంది చేతిలో 58 శాతం సంపద వున్నదని తాజాగా ఆక్స్‌ఫాం నివేదిక చెబుతున్నా ఈ ప్రభుత్వం వారిపై ఈగ వాలకుండా చూస్తున్నది. మరోవంక సామాన్య ప్రజల ఆదాయాలను కూడా లాక్కునే విధంగా నోట్ల రద్దు అమలు చేసింది. బిజెపి తిరకాసు దేశభక్తి ఇది. విద్యాసాంస్కృతిక సంస్థలు, పాలనా వ్యవహారాలు, ఆర్థిక వ్యవస్థలు, న్యాయస్థానాలు, చట్టసభలు రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలు, అఖిల భారత సర్వీసులు, ఆఖరుకు సైనిక దళాల ప్రధానాధికారి నియామకం కూడా ప్రధాని ఒక్కరి నిర్ణయం మేరకే జరిగేంత అధికార కేంద్రీకరణ రేపు 26న మనం జరుపుకోబోతున్న రాజ్యాంగ మౌలిక విలువలకే విఘాతంగా మారుతున్నది. 65 ఏళ్ల తర్వాత రాజ్యాంగాన్ని కాపాడు కోవలసిన స్థితిలో దేశం ప్రవేశించడానికి కారణం కుహనా దేశభక్తి కుటిల దాడి మాత్రమే.

రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం

మనం రూపొందించుకున్న రాజ్యాంగానికి నాలుగు మూల సూత్రాలు ఉన్నాయి. లౌకిక ప్రజాస్వామ్యం, ఫెడరలిజం, సామాజిక న్యాయం, ఆర్థిక స్వావలంబన. రూపశిల్పులు దూరదృష్టితోనే రాజ్యాంగంలో పొందుపరి చారు.ఈ కాలంలో దేశం ఎంతో దూరం ప్రయాణిం చింది. ఎన్నో అనుభవాలు చవిచూసింది. కొన్ని చెప్పుకోదగిన విజయాలు కూడా సాధించిందనడంలో సందేహం లేదు. అయితే 125 కోట్ల జనాభా అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని చూసినప్పుడు సాధించిన పురోగమనం ఎంత మాత్రం సంతృప్తి కలిగించదు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజి కంగా అనేక సవాళ్ళు, సంక్లిష్టతలు కొనసాగుతూనే ఉన్నాయి. నిజానికి అవి తీవ్రమైయినవి కూడా. అయితే మాజీ రాష్ట్రపతి కె.ఆర్. నారాయణన్ చెప్పినట్టు ఇందుకు కారణంగా రాజ్యాంగం కాదు. దానిని అమలు జరపని పాలకులే. ఈనాటి అనర్థాల న్నింటికీ నెపం రాజ్యాంగంపై పెట్టడం అంటే ఆడలేనమ్మ మద్దెల ఓడన్న చందమే అవుతుంది.

రాజ్యాంగం అమల్లోకి వచ్చిన కొద్ది కాలంలోనే దాని స్ఫూర్తి దెబ్బతినడానికి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కారణమయింది. రాష్ట్రాలలో ప్రజలిచ్చిన తీర్పులను గౌరవించకుండా తమకు ఇష్టమొచ్చిన వారిని ముఖ్యమంత్రులను చేయడం రివాజుగా మారింది. మొదటి సాధారణ ఎన్నికల్లోనే ఆంధ్రలో ప్రతిపక్ష మంత్రివర్గానికి అవకాశం ఇవ్వకుండా దొడ్డిదోవన సి. రాజగోపాలాచారిని పదవిలో కూర్చోబెట్టడం ఇందుకు ప్రారంభమయ్యింది. 1957లో కేరళలో ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్ నాయకత్వంలోనే తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని నిరంకుశంగా బర్తరఫ్ చేయడంలో అది మరింత బాహాటంగా ప్రదర్శితమైంది. నాటి నుంచి నేటి వరకు కేంద్రంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ విషయంలో దాదాపు మార్పు రాలేదు. ఫెడరల్ విధానంలో రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక హక్కులను గౌరవించకపోవడం పెద్ద అపశృతిగా తయారై దేశ సమైక్యతకు గల ప్రాతిపదికను దెబ్బతీసింది. ఇప్పుడు మోడీ ప్రభుత్వం ప్రణాళికా సంఘాన్ని రద్దు చేయడం, అఖిలభారత సర్వీసు అధికారులను కూడా చెప్పుచేతల్లో పెట్టుకోవడం ద్వారా రాష్ట్రాలపై ఉచ్చు బిగించింది. అప్రకటిత యూనిటరీ విధానం సాగిస్తున్నది.

ప్రజాస్వామ్యం గురించి ఎంతగా చెప్పుకు న్నప్పటికీ పాలకులకు ఆ స్ఫూర్తి లేకపోవడం ఏకపక్ష పోకడలకు దారితీసింది. దీర్ఘకాలంపాటు కేంద్రంలో కాంగ్రెస్ గుత్తాధిపత్యం చెలాయించడం ఇందుకు మరింత అవకాశం కల్పించింది. తన అధికారాన్ని కాపాడుకోవడానికి ఇందిరాగాంధీ 1975లో ఎమర్జెన్సీ విధించి 20 మాసాలపాటు నిరంకుశ పాలన చేసినప్పుడు మన ప్రజాస్వామ్యా నికి ఎలాంటి ప్రమాదాలు పొంచి ఉన్నది విదిత మైంది. రాజ్యాంగంలో చెప్పుకున్న ప్రజాస్వా మ్యానికి వాటిల్లిన అతిపెద్ద ప్రమాదంగా అది పరిగ ణించబడింది. 1977లో దేశ ప్రజలు ఆ దుర్విధా నాలను తిప్పికొట్టి మళ్ళీ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిం చుకోవడం ఒక చారిత్రాత్మక ఘటన. అయితే ఇప్పటికీ అలాటి ప్రమాదం వుందని బిజెపి అగ్రనేత అద్వానీయే హెచ్చరించడం గమనించదగ్గది.

మతోన్మాదానికి పరాకాష్ట

లౌకికతత్వానికి సంబంధించిన ప్రమాదం రెండవది. కాంగ్రెస్ పాలకులు ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చినవారు తమ అవకాశ ప్రయోజ నాల కోసం లౌకికతత్వాన్ని విడనాడి వివిధ మతత త్వ ధోరణులకు రాజీపడిన సందర్భాలు చాలా ఉన్నాయి. రాజ్యాంగ యంత్రాన్ని మతవి శ్వాసాల నుంచి దూరంగా ఉంచాలని లౌకికతత్వం మూల సూత్రాన్ని ఇవి దెబ్బతీసిన మాట నిజమే. అయితే పాతికేళ్ల కిందట బిజెపి నాయకత్వంలో బాబ్రీ మసీదును దౌర్జన్యంగా ధ్వంసం చేయడంతో మతో న్మాదం లౌకికతత్వంపై భయానకమైన స్థాయిలో దాడి చేసింది. అంతకు పదేళ్ళ ముందు నుంచి ప్రారంభమైన హిందూత్వ రాజకీయాలను అది పరా కాష్టకు చేర్చింది. మతవిశ్వాసాలు కోర్టు తీర్పు లకు అతీతమనే వాదనతో బయలుదేరిన ఈ పోకడ సారాంశం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కడమే. లౌకిక పార్టీల ఊగిసలాటలు, అవకాశ వాదాల వల్ల ఈ విధానాల ఆసరాతోనే బిజెపి క్రమంగా తన బలం పెంచుకొని 98 నుంచి దేశాన్ని పాలిస్తున్నది. గుజరాత్ ఘటనలతో హిం దూత్వ సిద్ధాంత, రాక్షస రూపం బహిర్గత మైంది.

అసాధారణ స్థితి

మతాన్ని, రాజకీయాల కోసం వాడుకోవడం రాజీపడడం, మతపరమైన కవ్వింపు రాజకీయాలు వగైరా దశలు దాటి ఏకంగా మతోన్మాదమే రాజ్యవిధానమైన అసాధారణ పరిస్థితి ఏర్పడింది. బహుశా స్వాతంత్ర్య భారతం ఎదుర్కొం టున్న ఈ అతి తీవ్ర సవాలు రాజ్యాంగాన్ని కూడా వదిలిపెట్ట లేదు. రాజ్యాంగాన్ని రచించడానికి వెనుక ఎంత

చెడ్డవాళ్లయితే కుదరదు

జవహర్‌లాల్ నెహ్రూ రాజ్యాంగ పరిషత్‌లో రెండు ప్రధాన కమిటీలకు అధ్యక్షులుగా ఉన్నారు. యూనియన్ రాజ్యాంగ కమిటీ, యూనియన్ అధికారాల కమిటీకి ఆయన అధ్యక్షులు. రాష్ట్రాల రాజ్యాంగ కమిటీకి, ప్రాథమిక హక్కులపై సలహా కమిటీకి సర్దార్ పటేల్ అధ్యక్షులుగా ఉన్నారు. రాజ్యాంగ పరిషత్‌తో కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ ఉండేది కనుక నెహ్రూ అధ్యక్షతన నిపుణుల కమిటీని నియమించింది. పాట్నా బార్ కౌన్సిల్ అధ్యక్షుడైన డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌ను రాజ్యాంగ పరిషత్ అధ్యక్షులుగా ఎన్నుకుంది. దానికి సంబంధించిన ప్రధాన నిర్ణయాలన్నీ కాంగ్రెస్ ముందుగా నిర్ణయించేది. రాజ్యాంగ రచనా కమిటీకి అంబేద్కర్ అధ్యక్షుడు కాగా అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, కె.ఎం. మున్షీ ఎన్. గోపాలస్వామి అయ్యంగార్, టి.టి. కృష్ణమాచారి, మాధవరావు సభ్యులుగా ఉండేవారు. వీరంతా బ్రిటిష్ పార్లమెంటరీ విధానా న్ని విపరీతంగా ఒంటపట్టించుకున్నవారే కావడం గమనార్హం. అయితే రాజ్యాంగం లోపరహితమని అంబేద్కర్ కూడా భావించలేదు. ఆయన 1949 నవంబర్ 25న ఇలా చెప్పారు "ఒక రాజ్యాంగం ఎంత మంచిదైనా కావచ్చు దాన్ని అమలు జరపవల్సిన వాళ్ళు చెడ్డవాళ్ళయితే అది పని చేయదు. అదే ఎంత చెడ్డ రాజ్యాంగం అయినా సరే అమలు జరిపేవారు మంచివారయితే బాగా పని చేస్తుంది. ఒక క్రియాశీల రాజ్యాంగం పని మొత్తం దాని స్వభావంపైనే ఆధారపడి ఉండదు. శాసన, కార్యనిర్వాహక, న్యాయవ్య వస్థల వంటి వాటిని సమకూర్చడం మాత్రమే రాజ్యాంగం పని. ఈ యంత్రాంగాలు ఎలా ఎలా పని చేస్తా యనేది ప్రజలపైనా, వారు ఏర్పాటుచేసుకొనే రాజ్యాంగ పార్టీలపైనా ఆధారపడి ఉంటాయి. భారత ప్రజలు వారి పార్టీలు ఎలా ప్రవర్తిస్తాయో ఎవరు చెప్పగలరు? ఇప్పుడు అధికారం చెలాయిస్తున్న కూటమి రాజ్యాంగంపైన దాని వివిధ విభాగాలపైనా చేస్తున్న దాడి చూస్తే అంబేద్కర్ మాటల్లోని వాస్తవం కళ్ళకు కడుతుంది.

చరిత్ర ఉన్నదీ మొదట్లో చూశాము. దాన్ని నిబంధనల ప్రకారం అనేకసార్లు సవరించడం జరిగింది. వీటిలో మంచి, చెడ్డవి కూడా ఉన్నాయి. కాని ఏకంగా రాజ్యాంగాన్ని తిరగదోడడానికి అవసరమైన అధికారం ఏ ప్రభుత్వానికీ ఉండదు. దానికి చాలా తతంగం విధి విధానాలు అవసరం. ఆ సంగతి తెలిసి కూడా రాజకీయ దుస్సాహసంతో వాజ్‌పేయి ప్రభుత్వం రాజ్యాంగ సమీక్షా సంఘాన్ని నియమించింది. మన ప్రజాస్వామ్యానికి మూల స్తంభంగా ఉన్న పార్లమెంటరీ వ్యవస్థను తొలగించి అధ్యక్ష తరహా పాలనను ప్రవేశపెట్టడం దాని ప్రధా నోద్దేశం. వందలాది మంది ప్రజాప్రతిని ధులకూ, అనేక రాజకీయ పార్టీలకూ, రాష్ట్ర ప్రభుత్వాలకూ నిర్ణయాధికారంలో భాగం ఉండే పార్లమెంటరీ పద్ధతి మతోన్మాదుల అవసరాలకు పథకాలకు పూర్తిగా సరిపడదు. ఏక వ్యక్తి చక్రం తిప్పే అధ్యక్ష తరహాను సంఘపరివార్ కోరుకోవడం యాదృచ్ఛికం కాదు. ఎందుకంటే మౌలికంగానే అది ఏకపక్ష నిరంకుశ ధోరణులకు ప్రాతినిధ్యం వహిస్తుంది. తనకు పూర్తిగా మెజారిటీ తెచ్చుకొనే అవకాశం లేక ఇతరులపై ఆధారపడి నెట్టుకొస్తున్న స్థితి కూడా ఇబ్బందిగా ఉంది. కనుకనే ప్రభుత్వాలపై అవిశ్వాస తీర్మానాలు తేవడానికి అనేక ఆంక్షలు రుద్దాలని ప్రతిపాదించింది. ఇప్పటికే రాజకీయాలలో అక్రమ లాభార్జనా పరులు, సంఘ వ్యతిరేక శక్తుల ఉక్కు పట్టు కొనసాగుతున్నది. ఇక ప్రభుత్వాలపై అవిశ్వాస తీర్మానాలకు కూడా అవకాశం కుదించి వేస్తే అప్పుడు ప్రజామోదం లేకుండానే తిష్ట వేయవచ్చునని దుష్ట సంకల్పం దీని వెనక వుంది. ఈ పథకాలను పసిగట్టిన ప్రతిపక్షాలు, ప్రజలు ఆఖరుకు ప్రథమ పౌరుడైన రాష్ట్రపతి కూడా ప్రతిఘటించిన కారణంగానే వాజ్‌పేయి ప్రభుత్వం వెనక్కు తగ్గింది. రాజ్యాంగ సమీక్షా కమిషన్ ఒక నివేదిక సమర్పించినప్పటికీ ఇలాంటి మౌలిక మార్పులు సూచించడానికి వెనుకాడింది. కానీ రాజకీయ స్థాయిలో మాత్రం వాజ్‌పేయి నుంచి మోడీ వరకు హిందూత్వ విధానాన్ని వక్కాణిస్తూనే ఉన్నారు. ఇది లౌకిక విధానానికి పూర్తిగా వ్యతిరేకమైన విషయం. అదే సమయంలో మత రాజ్యం తమ ఉద్దేశం కాదని కూడా చెబుతుండాలి. జర్మనీలో హిట్లర్, ఇటలీలో ముస్సోలినిలు తమ ఫాసిజాన్ని అమలు జరిపినప్పుడు కూడా రాజ్యాంగ యంత్రాన్ని లౌకికంగానే ఉంచామన్న అభిప్రాయం కల్గించారు. అల్ప సంఖ్యాక వర్గాల పట్ల అసహనం, హింసాకాండ సాగించడం వారి ప్రధాన వ్యూహం. ఇప్పుడు సంఘపరివార్ చేస్తున్నదీ అదే. అలాంటి ప్రమాదాల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ఈ రిపబ్లిక్ డే నాడు చేపట్టవలసిన ప్రధాన కర్తవ్యం.



అంతా తారుమారవుతోంది

ఇక మరో ముఖ్యమైన విషయం ఆర్థిక స్వావలంబన. అది లేనిదే రాజకీయ స్వాతంత్ర్యం వల్ల ప్రయోజనం ఉండదని స్వాతంత్ర పోరాట కాలంలోనే మనం గుర్తించాము. అందుకే తరువాత కాలంలో ఎన్ని పరిమితుల్లోనైనా స్వావలంబన విధానాలు చేపట్టే ప్రయత్నం జరిగింది. అంతర్జాతీయ రాజకీయాల్లో కూడా దేశం సామ్రాజ్య వాదానికి తలవంచని రీతిలో అలీన విధానాన్ని అనుసరించింది. ఇప్పుడు రాజకీయం గానూ, ఆర్థికంగానూ కూడా ఈ పరిస్థితి తారుమారైంది. అనుక్షణం అమెరికా ఆదేశాలకు లొంగుబాటు ఒక వంక, అప్పుల ఊబిలో దించి విదేశీ సంస్థలకు దేశాన్ని తాకట్టు పెట్టడం మరో వంక సాగిపోతు న్నాయి. ఇవి మన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని, రాజకీయ ప్రతిపత్తిని కూడా దిగజారుస్తున్నాయి.

పీడన, వివక్షలు పెరుగుతున్నాయి

సామాజిక న్యాయం గురించి రాజ్యాంగంలో ప్రముఖంగా పొందుపర్చుకున్నప్పటికీ అట్టడుగు వర్గాలకు చెందిన కోట్లాది మంది అత్యంత దుర్భరమైన పీడనకు, వివక్షకు గురవుతున్నారు. వర్ణాశ్రమాన్ని సామాజిక జీవిత సూత్రంగా శాసించిన మనువు వారసులు అధికారం వెలగబెడు తున్న స్థితిలో అత్యాచారాలు, అమానుషాలు తీవ్రతరం అవుతున్నాయి. గోహత్య ఆరోపణపై ముగ్గురు దళితుల ప్రాణాలు బలిగొన్న ఒక ఘటన చాలు. జాతీయ నాయకులు, సంస్కర్తలు ఎంతగానో కోరుకున్న మహిళాభ్యున్నతి కూడా ఎండమావిగా మిగిలి పోగా వారిపై అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయి. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ కల్పించడం పట్ల ఎదురౌతున్న ఎడతెగని ప్రతికూలతే ఇందుకు ఒక నిదర్శనం.



రాజ్యాంగం ఆదేశ సూత్రాల్లో చెప్పుకున్న సార్వత్రిక విద్య వంటివి ఊహాతీతమైన దూరంలో మిగిలిపోగా పౌష్టికాహారం, ఆరోగ్యం, సాంస్కృతిక అభివృద్ధి, గృహ వసతి, ఉపాధి వంటి ఏ ఒక్క లక్ష్యం నెరవేరలేదు. జనాభాలో అత్యధిక భాగం దారిద్ర్య రేఖ దిగువనే ఉండే పరిస్థితి. అంతకు ముందే ఉన్న అసమానతలు ప్రపంచీకరణ ప్రభావంతో మరింత తీవ్రం కాగా సామాజిక న్యాయం, జన సంక్షేమం వంటి అంశాలు అసలు అజెండాలోనే లేకుండా పోతున్నాయి. రాజ్యం తన స్థానం నుంచి తప్పుకోవాలనేది ప్రపంచీకరణ ప్రవక్తల ప్రధాన నినాదం. ప్రతిదీ ప్రైవేటు పెట్టుబడిదారుల పరం చేసి ప్రజా బాహుళ్యాన్ని వీధుల్లోకి నెట్టడం దాని విధానం. దీనిపై నిరసన తలెత్తకుండా చేసేందుకై అసలు ప్రజాస్వామ్యానికే తిలోదకాలిచ్చే సిఫార్సులు కూడా ప్రపంచీకరణ సామ్రాట్‌లు పరోక్షంగా జొప్పిస్తున్నారు. రాజకీయ అస్థిరత్వ నివారణ పేరుతో మన దేశంలో కొందరు మేధావులు కూడా వినిపిస్తున్న ప్రతిపాదనలు ఈ కోవకు చెందినవే.

అవకాశం ఇవ్వకూడదు

కనుక ఇప్పటి సమస్య రాజ్యాంగాన్ని దాని మూల సూత్రమైన లౌకిక ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసంలేని శక్తుల నుంచి రక్షించుకోవడమే. ఈ 66 ఏళ్లలో సంభవించిన ఒడుదుడుకులు, అపశృతులు తప్పక సవరించుకోవలసిందే. మన ప్రజాస్వామ్యం మరింత పరిపుష్టంగా అమలు జరిగేందుకు అశేష జనబాహుళ్యం స్థితిగతులు మెరుగుపడేందుకు చర్యలు తీసుకోవల్సిందే. అన్నింటినీ మించి ఉన్న హక్కులను అమలు జరిపించుకోవడానికి పోరాడవల్సిందే. ప్రాథమిక హక్కుల్లో పని హక్కును కూడా చేర్చేందుకు, ఫెడరలిజాన్ని మరింత దృఢతరం గావించేందుకు కృషి జరగాల్సిందే. అంతేగాని పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు ఉన్న ప్రజాస్వామ్య స్వేచ్ఛలను, లౌకిక సూత్రాలను హరించడానికి అవకాశం ఇవ్వకూడదు. మొదట్లోనే చెప్పినట్లు రాజ్యాంగం ఈ అర్థశతాబ్దంలో ప్రాథమికంగా సరైందేనని, దేశానికి అనుగుణమైందేనని రుజువు చేసుకుంది. కనుక జరగాల్సింది దాన్ని ఇంకా పరిపుష్టం చేయడం మాత్రమే. దేశ ప్రయోజనాలు, ప్రజా సౌభాగ్యం అందుకు కొలబద్దలు తప్ప సంకుచిత రాజకీయ లబ్ధి కాదు. అలాంటి కుత్సిత శక్తులకు ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని ఈ రిపబ్లిక్ డే మనను హెచ్చరిస్తోంది. అదే నిజమైన దేశభక్తి తప్ప మోడీత్వ ఈవెంట్లు కాదు. ✦

మేం తోడొస్తాం



అమెరికాకు చెందిన మెకెంజీ, డెరెక్ టిల్లోట్సన్ జంట విదేశాల్లో విహార యాత్ర చేయాలనుకుంది. కానీ వారి ముగ్గురు పిల్లలూ చంటోళ్లే. తాము సరదాగా తిరుగుతుంటే పిల్లల్ని చూసుకోవడం కష్టమని భావించి తమతో తోడొచ్చే ఆయా కోసం వెదికారు. పనిలో పనిగా ఫేస్‌బుక్‌లోను ఓ పోస్టేశారు. అంతే ఏకంగా 20 వేల మంది ఆ వీడియోను చూసి మేమొస్తామంటే మేమొస్తామని మెసేజ్ క్యూలు కట్టారు. ఓ పదో, ఇరవై మందో మాట్లాడతారనుకుంటే ఇలా ఇంతమంది తోడు కోసం తోసుకొచ్చేసరికి మెకెంజీ, డెరెక్‌లు బిత్తరపోయారు. ప్రయాణాలు, యాత్రల మీదే బతికేస్తున్న ఈ జంట 'ఫైవ్ టేక్ ఫ్లైట్' పేరిట తమ కుటుంబ విహారాలపై ట్రావెలాగ్ నడిపేస్తున్నారు. అలా ఈ జులైలో తమ ప్రాంతం ఉటా నుంచి బయలుదేరి తొలుత ఐస్‌ల్యాండ్ ఆ తర్వాత యూరప్‌కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. క్రిస్మస్‌కు ఓసారి ఊరొచ్చి తర్వాత హవాయి, న్యూజిల్యాండ్ ఆ తర్వాత ఆసియా చుట్టేద్దామని రూట్ మ్యాప్ సిద్ధం చేసుకున్నారు. ఇంత పెద్ద యాత్రలో పిల్లల్ని ఇద్దరే పట్టించుకోలేరని ఆయా ఆలోచన చేశారు. అచ్చు కుటుంబంలో వ్యక్తిగా చూసుకుంటామని, రోజులో కొన్ని గంటలు, వారానికి రెండు రోజులు వారి సొంతానికి వదిలేస్తామని, ప్రయాణ ఖర్చులు, తిండి, గూడు సదుపాయాలు చూసుకుంటామని, ఇవన్నీ పోను నెలకు దాదాపు 70 వేల రూపాయల వరకు జీతమిస్తామని చెప్పారు. ఇంతకంటే బంపర్ ఆఫర్ ఏముంటుందని టీచర్ల దగ్గర నుంచి డాక్టర్ల వరకు దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు ఆ జంట తమ బ్లాగ్ పేరు '20 థౌజెండ్ అండ్ ఫైవ్ టేక్ ఫ్లైట్' లా మార్చుకునే పరిస్థితికొచ్చింది. ✸



గుహలో పదేళ్లుగా..



బోస్నియాకు చెందిన ఓ పెద్దాయన జార్కో హ్ర్గిక్ కథ వింతగా అనిపిస్తుంది. ముప్పై ఏళ్ల క్రితం భార్యతో విడాకులు తీసుకున్నాక జర్మనీ వెళ్లిపోయాడు. అక్కడ ఉక్కు కార్మికుడిగా 20 ఏళ్ల పాటు పనిచేశాడు. ఇంతలో అక్రమంగా జర్మనీలో ఉంటున్నాడంటూ బోస్నియాకు పంపించేశారు అధికారులు. ఈలోగా బోస్నియాలో యుద్ధం జరిగి తన సొంతిల్లు నేలమట్టమైంది. చేతిలో చిల్లి గవ్వ లేదు. బంధు, మిత్రుల జాడ లేదు. అసలే చలికాలం కావడంతో తాత్కాలికంగా తమ ఊరి దగ్గరలో నున్న ఓ కొండ గుహలో తలదాచుకోవడం మొదలెట్టాడు. దీని మందుగుండు భద్రపరిచేం దుకు అంతకు ముందు వాడేవారు. రోజు తర్వాత రోజు ఇలా ఆ గుహలో బతికేయడం అలవాటైపో యింది. చిన్నా చితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న జార్కో ఒంటరితనం నుంచి బయట పడేందుకు 13 వీధి కుక్కల్ని పెంచుతున్నాడు. వాటి బాగోగులు చూసుకుంటూ కాలక్షేపం చేస్తున్నాడు. ఓసారి నదికి వరదలు రావడంతో ఎందుకన్నా మంచిదని కాస్త ఎత్తులో అట్ట ముక్కల గూడు ఏర్పాటు చేసుకున్నాడు. తీవ్ర చలి ఉండే ఆ ప్రాంతంలో గుహలో వెచ్చగా ఉంటుంది. ప్రస్తుతం 62 ఏళ్లున్న జార్కోకు మరో మూడేళ్లకు పెన్షన్ అందుతుంది. ఆ డబ్బుతో కొత్తిల్లు కొని మకాం మార్చాలా లేదా ఇక్కడే హాయిగా ఉండాలా అని ఆలోచిస్తుండగా.. జర్మనీ వాళ్లు కూడా పెన్షన్ ఇస్తారని తెలిసింది. సాదా సీదాగా బతికేస్తున్న జార్కోకు ఆ డబ్బుతో ఏం చేయాలనేదీ సమస్యగానే మారింది. ✸

వింత లోకం

కుక్క ఉన్ని

అవును నిజమే కుక్క బొచ్చుతో స్వెట్టర్లు తయారు చేస్తోంది షికాగో యువతి జీన్నీ సాంకే. 'షీయెంగోరా' పేరిట వేలాది ఏళ్ల నుంచే శునకాల వెంట్రుకలతో దారంపోగులు చేస్తున్నారు ఆర్కిటిక్ వాసులు. ఆ ప్రాంత చలి తీవ్రత నుంచి కాసింత కన్నా ఎక్కువే వెచ్చదనాన్ని ఇస్తాయట. ఈ విషయం తెలుసుకుని స్వెటర్లే కాదు పోంచోలు, మిట్టెన్‌ల వంటివాటినన్నింటినీ రూపొందించేస్తోంది జీన్నీ. కుక్కలకు హానీ లేకుండా దువ్వడం ద్వారా ఊడిపడిన వెంట్రుకల్నే సేకరిస్తుంది. పొడవాటి బొచ్చు ఉన్న గోల్డెన్ రిట్రీవర్, చౌ చౌ వంటి శునకాల వెంట్రుకలే ఎక్కువగా ఉపయోగిస్తుంది. శునకాల వాసన రాకుండా రకరకాల పద్ధతుల్లో శుభ్రం చేస్తుంది. అయినా మెరీనా స్వెట్టర్లు గొర్రెల, కాశ్మీరీ స్వెటర్లు మేకల్లా వాసన వస్తాయా ఏంటని ప్రశ్నిస్తోంది. ఎంతో ప్రాణంగా పెంచుకున్న కుక్క చనిపోతే దానికి గుర్తుగా ప్రత్యేక దుస్తుల్నో, టోపీల్నో కుట్టించుకునేవాళ్లూ ఉన్నారట. మనిషి ఉన్ని కూడా వచ్చేస్తుందేమో..! ✸

అధ్యయన సంధ్య

ఈఎమ్మెస్ అకాడమీ



ప్రత్యేకం

కేరళ రాష్ట్రం పర్యాటకానికి, ఆయుర్వేదానికి పెట్టింది పేరు. చూడదగ్గ ప్రదేశాలు అనేకం. అరేబియా సముద్ర తీరాన ఎత్తైన కొండలు, అడవులు, ఉప్పునీరు ఎగదన్నే సెలయేటి పాయలు, పాయల తీరం వెంబడి కొబ్బరి, రబ్బరు తోటల వంటి ఎన్నో మనసును రంజింపజేస్తాయి. అంతేనా! ఆ ప్రకృతి మధ్యనే ప్రకృతి వనరుల్ని నమ్ముకున్న ప్రజలు, వారి సంస్కృతీ సంస్కారం అద్భుతం. ఆ ప్రజల్లోనే ఉండి ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నడిపి ప్రజల జీవితాలను ఆరోగ్యంగా, సంస్కారవంతంగా తీర్చిదిద్దిన నాయకులు, వారి కృషి మరీ అద్భుతం. అటువంటి నాయకుల్లో ఒకరు ఈఎమ్మెస్. అందరూ ఆప్యాయంగా ఈఎమ్మెస్ అని పిలుచుకునే కామ్రేడ్ ఈఎమ్ఎస్ నంబూద్రిపాద్ కేరళ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమ వ్యవస్థాపకుల్లో ఒకరు. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. కామ్రేడ్ ఈఎమ్మెస్ జీవితం కేరళ రాష్ట్ర అభివృద్ధితో ముడిపడి ఉంది. ఈ దేశంలోనే మొట్టమొదట కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని 1957లో ఏర్పాటు చేశారు. దేశంలోనే మొట్టమొదట పేదలకు భూములు పంచింది ఆ ప్రభుత్వం. భూ సంస్కరణలు, అంతకు ముందు నడిపిన సంస్కరణోద్యమాలు ప్రజలకు అయురారోగ్యాలను, విద్యా విజ్ఞానాలను ప్రసాదించాయి. ఆయన పేరుతో ఏర్పాటు చేసిందే ఈఎమ్ఎస్ అకెడమీ. ఇటీవల తిరువనంతపురంలో సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశాలకు వెళ్లిన సందర్భంగా ఈఎమ్ఎస్ అకెడమీని సందర్శించే అవకాశం కలిగింది. తిరువనంతపురానికి 15 కిలోమీటర్ల దూరంలో విలప్పిల్శాల అనే గ్రామంలో నిర్మించారు. మనస్సును ఆహ్లాదపరిచే ప్రకృతి ఒడిలో చుట్టూ కొండల నడుమ 34 ఎకరాల స్థలంలో కట్టారు. అకెడమీ నిర్మాణంలో సాంప్రదాయసిద్ధమైన కేరళ గృహ నిర్మాణ కౌశలం ఉట్టిపడుతుంది.

సైద్ధాంతిక అధ్యయనంతోపాటు పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని పరిరక్షించే ప్రకృతి వ్యవసాయం కూడా అక్కడ ప్రత్యేకం. అకెడమీ ముఖద్వారం మలయాళీల గృహ నిర్మాణ ప్రత్యేకతను సంతరించుకుని సందర్శకులను ఆహ్వానిస్తుంది. అకెడమీ ప్రధాన మందిరం చుట్టూ గోడలకు అలంకరించిన ఈఎమ్మెస్ ఛాయాచిత్రాలు సందర్శకుల మదిలో ఆయన బోధనలు, జీవితం, కృషికి సంబంధించిన జ్ఞాపకాలు నింపేస్తాయి.

అకెడమీలో ప్రధానంగా మార్క్సిస్టు అధ్యయన తరగతులు, బోధన, శిక్షణ ఉంటాయి. యూనివర్శిటీ సిలబస్‌తో ప్రాతిపదికగా తరగతులు కళలు కూడ ప్రారంభించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. ఒకేసారి రెండు తరగతులు, 150 మంది, 300 మందితో నిర్వహించడానికి వీలైన సమావేశ మందిరాలు, అరుదైన పుస్తకాలు, వార్తా పత్రికలతో కూడిన గ్రంథాలయం, విశాలమైన భోజనశాల విద్యార్థులు, అధ్యాపకులు ఉండడానికి అవసరమైన హాస్టల్ నిర్మించారు.

ఇకపోతే ప్రత్యేక పద్ధతుల్లో సేద్యం చేస్తున్నారు. రబ్బరు, మామిడి, కర్రపెండలం, కొబ్బరి వంటి తోటలు, కాయగూరలు, కొద్దిగా ధాన్యం కూడా పండిస్తున్నారు. రబ్బరు చెట్ల నుండి పాలు తీసి షీట్లు తయారు చేస్తున్నారు.

మరో మూడు నాలుగేళ్ల తరువాత మీరు రాగలిగితే ఇక్కడి రూపమే మారిపోతుంది. వైద్యానికి అవసరమైన ఔషధ మొక్కల పెంపకం కూడా ప్రారంభిస్తామని నిర్వాహకులు చెప్పారు. పురుగు మందులు రసాయనాలు లేకుండా పర్యావరణానికి హాని కలగకుండా సేంద్రీయ పద్ధతుల్లో సాగు చేస్తున్నారు.

ప్రకృతి ఒడిలో, ప్రశాంత వాతావరణంలో అటు శాస్త్ర విజ్ఞానాన్ని పెంచుతూ ఇటు ప్రకృతి వ్యవసాయ విజ్ఞానాన్ని అందించే పర్యాటక క్షేత్రం ఈయంఎస్ అకెడమీ.

- సుంకర పుణ్యవతి

లైబ్రరీ

హాస్టల్

ముఖద్వారం



గేలరీలో.. నెహ్రూతో ఈఎంఎస్ మంత్రి వర్గ బృందం చిత్రపటం



అమ్మ చూపిన ప్రపంచ

ఓ అమ్మ తన చిన్నారికి ప్రపంచాన్ని పరిచయం ఎలా చేసింది? ఎందుకు చేసింది? తన కెరీర్, పాప చదువు కన్నా విలువైన జీవిత పాఠాలు ప్రపంచ యాత్రలో ఎలా దొరుకుతాయ నుకుంది? 18 నెలలు, 14 దేశాల్లో ఒంటరిగా ప్రయాణం చేస్తోన్న ఈ తల్లీ కూతుళ్ల మజిలీ... విషాద లోయల్లోంచి సంతోష తీరాల్లోకి. గమనం ఆస్తులు, అంతస్తుల కన్నా ప్రాణం విలువ, బంధం బరువుల గుర్తింపునకు.. అని సాగుతోంది. ఇదో వికాస యాత్ర. ఇదో మార్పు యాత్ర.

ఒక్క విషాద ఘటన మనసులోని వేయి సంతోషాలని చెరిపి వేస్తుంది. అలాంటి ఒక తీవ్రతకు సిడ్నీకి చెందిన ఎవీ ఫారెల్ గురైంది. కేన్సర్ వల్ల చిన్ననాటి, ప్రాణ స్నేహితురాలు జార్జ్ (42) మరణం గుండెల్ని మెలిపెట్టింది. అంతకుముందు ఇద్దరు చైనా, మంగోలియా దేశాలని చుట్టొచ్చారు. విలాసవంతమైన జీవితం, ఆస్తిపాస్తులు, హోదా ఇవే మనిషి ఉన్నత స్థాయిని కాసేపు మరిచిపోయి తామేంటో తమ స్నేహబంధమేంటో అనే విషయాలు కాస్త అర్థమయ్యాయి. స్నేహితురాలు శాశ్వతంగా దూరమయ్యాక గానీ అర్థం కాలేదు వాటి విలువేంటో. ప్రాణ స్నేహితురాలితో జీవితమిప్పుడో జ్ఞాపకం కావడంతో కుంగుబాటుకు లోనైంది. సొంత ఇల్లు, ఉద్యోగం, కలల వెంట పరుగు ఆగిపోయింది. ముందు కాసింత ఊపిరి పీల్చుకోవాలనిపించింది. తన చిట్టి తల్లి నాలుగేళ్ల ఎమిలీతో సరిగ్గా ఒక్కరోజు కూడా గడపలేదనే విషయం అర్థమైంది. అంత పెద్దదానికే లోటుగా, ఒత్తిడిగా అనిపిస్తే.. కెరీర్ అంటూ పరుగులు తీస్తూ పసిదాన్ని పట్టించుకోకపోతే అదేం కోల్పోతుందనేది తెలిసింది. అందుకే సంపాదన వెంపర్లాటల్ని కాసేపు పక్కన పెట్టింది. అటు తీసుకెళ్లు ఇటు తీసుకెళ్లు అంటూ పిల్ల బతిమాలిన, మారాం చేసిన విషయాలు కళ్లలో మెదిలాయి. తన బిడ్డను ఓ పార్క్‌కు కూడా తీసుకెళ్లి ఆడించలేనంత బిజీబిజీగా బతికే ఫారెల్‌ది మరో సమస్య కూడా. ఆమె సింగిల్ పేరెంట్. అంటే తండ్రి లోటు కూడా పాపకు ఉంది. ఈ విషయాలన్ని ఆలోచనలో పడేశాయి ఫారెల్‌ను. వీటన్నింటినీ చిటికెలో మాయం చేసే మంత్రమేదన్నా ఉంటే బాగుండనుకుంది. కానీ ప్రాక్టికల్ అది వర్కవుట్ కాదు. మరేం చేయాలి. పాప సంతోషంలో మునిగిపోయేలా గతాన్నంతా మరచిపోయేలా ఏం చేయాలి? తన చిన్నారి కూతురికి అందమైన ప్రపంచాన్ని పరిచయం తానే దగ్గరుండి చేయాలి. సాహసమైనా తను ప్రపంచమంతా తిప్పి చూపించాలి. అంతే బ్యాక్ ప్యాకర్‌గా మారింది. ఎమిలీ బడి చదువు, బతుకు పాఠాలు అన్నీ సంచార జీవనంలోనే కొనసాగిస్తూ ఓ వికాస యాత్ర చేపట్టింది ఫారెల్. ఆ యాత్ర విశేషాలు తెలియాలంటే మీరూ మామ్ ట్రావెల్‌ని ఫాలో అవ్వాల్సిందే. సిడ్నీలో ప్రజా సంబంధాల నిపుణురాలుగా పనిచేసేది ఎవీ ఫారెల్. గతేడాది తన ఇంటికి సొబగులు అద్దేందుకు అధునాతన వంట గదికి దాదాపు రూ.15 లక్షల బడ్జెట్‌ని సిద్ధం చేసుకుంది ఫారెల్. ఈ డబ్బుల్ని తన చిన్నారితో కలసి ప్రపంచ యాత్రకు కేటాయించింది.

షాంఘైలో కేరింతలు..

సాదాసీదాగా సాగుతున్న ఆ యాత్రలో ఎన్నో దేశాల్లోని వింతగొలిపే ప్రదేశాలు, ఎమ్యూజింగ్ పార్క్‌లు, వన్యప్రాణి సంరక్షణా కేంద్రాలు ఎమ్మీని ఆశ్చర్యపరిచాయి. వీటన్నింటి కంటే తనని ఎక్కువ సేపు కట్టిపడేసిన ప్రదేశం షాంఘై డిస్నీల్యాండ్. డిస్నీ అభిమానులుగా ఫారెల్, ఎమ్మీ తమ సొంత ప్రదేశం సిడ్నీ నుంచి కాలిఫోర్నియాలోని డిస్నీల్యాండ్‌లో తీరికున్నప్పుడల్లా చుట్టొచ్చినా గతేడాది ఫిబ్రవరిలో చైనాలో ప్రారంభమైన షాంఘై డిస్నీల్యాండ్ ఎమ్మీకి తెగ నచ్చేసిం
రైడ్స్‌తోపాటు స్టార్‌వార్ బే, ప్రిన్సె
ఘటనల్ని కళ్లకు కట్టినట్టు చూపే
'యాలీస్ ఇన్ వండర్‌ల్యాండ్' తి
ఇక్కడ ప్రత్యేకంగా నిలిచాయి. డి
పాల్గోవడంతోపాటు అందంగా
నిలువెత్తు బొమ్మలతో ఫోటో ఫో

తైపే



డిస్నీల్యాండ్ తర్వాత ఎమ్మీని
మౌంటెయిన్. తైపే నగరం చుట
ప్రాంతాన్నే 'ఫోర్ బీస్ట్స్' అని కూ
అనువైన ప్రదేశంగా, ప్రకృతి అం
ఎలిఫెంట్ మౌంటెయిన్స్ నుంచి
కట్టడం '101 టవర్'ని వీక్షించడ
ఇష్టపడతారు. ఫారెల్‌కి ఇది కాస్త
ఈ పర్వతారోహణకి సిద్ధపడింది
ఫారెల్ కంటే ముందే ఎమ్మీ పర్వ
చిరునవ్వుతో ఫోటో ఫోజిచ్చింది.
సబ్‌వే ట్రెయిన్ ప్రయాణాలు, న
నిర్వహించే రకరకాల పూలు, ఆప
మ్యూజియాలు, జలపాతాలు, గ్రా
అనుభూతులని అందించాయి. ప
భావంతో వుండే ప్రజలు, పరిశు
వచ్చే సందర్శకులని ఎక్కువగా ఆ
హువాయియాన్‌లో వైవిధ్యంగా
సరస్సు తూర్పు దిశగా ఉదం
పడమర దిశగా చంద్రుడి కాంతు
ఇక్కడి పత్యేక ఆకర్షణ. క్వింగ్ వం
సాగిస్తున్న ధావో ఆదిమ తెగలు

పం

ది. ఫ్యామిలీ పార్క్, వండర్
స్ అండ్ ఫెయిరీ టేల్‌లోని
ఫోటో ఫ్రేములు, బోట్ రైడ్,
నుకపరిచే దారులు ఇలాంటివెన్నో
ర్నల్యాండ్ ఓపెనింగ్ పెరేడ్‌లో
ర్చిదిద్దిన కార్టూన్ కేరెక్టర్ల
లిస్తూ సందడి చేసింది ఎమ్మీ.

ఏనుగు పర్వతాల్లో..



ఆకట్టుకున్న ప్రదేశం ఎలిఫెంట్
్ల ఎత్తైన పర్వతాలని కలిగున్న ఈ
ా పిలుస్తారు. హైకింగ్‌కి
లకి ఆలంబనగా నిలిచే
తైపే నగరంలోని ప్రతిష్టాత్మక
న్ని ఎక్కువ మంది యాత్రికులు
కష్టమైన పనే అయినా ఎమ్మీతో
తోటి యాత్రికుల సాయంతో
ఫైభాగానికి చేరుకుని విజేతగా
అక్కడి నుండి తైపే నగర వీక్షణం,
ర వీధుల్లో సాయంత్రాలు
ర పదార్థాల సంతలు,
రీలు అన్నీ ఎమ్మీకి సరికొత్త
చుటి ప్రకృతి దృశ్యాలు, స్నేహ
ంగా వుండే ప్రదేశాలూ, ఇక్కడికి
ట్టుకుంటాయి. దక్షిణ తైపేలోని
ండే సరస్సు సన్‌మూన్ లేక్. ఈ
ంచిన సూర్యుడి వెలుగులు,
ని ఒకేసారి చూడగలగడం
స్థుల కాలం నుంచి మనుగడ
న్‌మూన్ లేక్ పరిసరాల్లో మనకి

ఇప్పటికీ దర్శనమిస్తాయి. ప్రస్తుతం 281గా వున్న ఈ తెగలు తైపే ప్రభుత్వం నుండి ఎలాంటి గుర్తింపులేకపోవడంతో పురోగమనంలేని మనుగడ సాగిస్తున్నాయి. ఈ సరస్సులో ఆటలాడుకుని సేదతీరిన ఎమ్మీకి కలుషిత నీరు వల్ల శరీరంపై కొంత సేపటికే దద్దుర్లు ఏర్పడ్డాయి. వీటిని మాన్పటానికి ఫారెల్ ఉపయోగించిన యాంటీ బయోటిక్స్ కంటే దగ్గరలోని ఒక చైనా వైద్యుడి ప్రకృతి వైద్యం బాగా పనిచేసింది.

మాబుల్ దీవులు

మలేషియా ఆగ్నేయ ప్రాంతంలో వున్న మాబుల్ దీవులకి చేరుకున్న ఫారెల్, ఎమ్మీకి సముద్ర తీరంలో కొందరు పిల్లలు ఆటలాడుతూ కనిపించారు. వాళ్లలో చాలామంది మాసిన వస్త్రాలతో వుంటే మరికొందరు దుస్తులు లేకుండానే ఆటలాడుతున్నారు. నాగరికులకి వేల మైళ్ల దూరంలో ఉన్న బజావు తెగకి చెందిన ఆ చిన్నారులకి అది అనాగరికం కాదు. వాళ్లని చూడగానే రెట్టింపైన ఉత్సాహంతో అటువైపుగా పరుగుతీసింది ఎమ్మీ. పలకరింపులు, పరిచయాలు పూర్తి చేసేకుని వారి ఆటలో ఎమ్మీ కూడా భాగమైపోయింది. మలేషియా, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ తీర ప్రాంతాల్లో నివసించే ఈ తెగ ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణుల వల్ల ఇప్పటికీ నిరక్షరాస్యులుగా అనారోగ్యానికి గురవుతూ దుర్భర జీవనం సాగిస్తున్నారు. మలేషియాలో నీటిపై తేలియాడే కలప ఇళ్లలో వీరి నివాసాలుంటాయి. అక్కడ వుండే చిన్నారులకి తన ఆట వస్తువులు, పుస్తకాలని అందించింది ఎమ్మీ. ఖరీదైన రెసార్ట్‌లు, ఫైవ్‌స్టార్ హోటళ్లు, ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌లు గుర్తొచ్చేస్తుంటాయి. అలాంటి వాటికి చాలా భిన్నంగా వుండే లేడీ ఎలిటన్ ద్వీపానికి చేరుకున్నారు ఫారెల్, ఎమ్మా. ఆస్ట్రేలియాలోని గ్రేట్ బ్యారియర్ రీఫ్‌కి దక్షిణ భాగంలో వున్న లేడి ఎలిటన్ స్నోర్కెలింగ్‌కి అనువైన ప్రదేశం. స్నోర్కెలింగ్‌తో పాటు ఇక్కడుండే జలచరాలు ఎమ్మీకి తెగ నచ్చేశాయి. ఇక్కడ కొందరు శాస్త్రవేత్తలు పరిశోధనలు జరుపుతుండటంతో వాళ్ల ద్వారా సముద్ర జీవాల గురించి ఎన్నో విషయాలను తెలుసుకుంది.



షాంఘైలో

అంగ్కోర్ ప్రాచీనతలోకి...

కంబోడియాలోని అతి పురాతన అంగ్కోర్ ఆలయాలకి కేంద్రంగా వుండే ప్రదేశం సీయెమ్ రీప్ ఒకప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద మహానగరం. వెయ్యికి పైగా ఆలయాలని కలిగున్న ఈ ప్రాంతంలో చరిత్రకి సంబంధించిన విషయాలని అద్దం పట్టే ఎన్నో కట్టడాలని చేరుకోవడానికి ఏటవాలు కొండలు, రహస్య మార్గాలు, నీటి కొలను అటవీ మార్గాల గుండా ప్రయాణం గగుర్పాటుకి గురి చేస్తుంది. అలాంటి ఓ ప్రయాణంలో ఖ్మేర్ రాజ వంశస్థుల కాలంలో చోటుచేసుకున్న చారిత్రక కట్టడాలు, శిలా విగ్రహాలకి సంబంధించిన వింతగొలిపే విషయాలనెన్నిటినో తెలుసుకుంది ఎమ్మీ.

వియత్నామ్ పచ్చదనంలో..

ప్రకృతి దృశ్యాలకి ఆనవాలుగా వుండే వియత్నాంలో అతి పురాతన కట్టడాలు, ఫ్రెంచ్ కాలనీల నిర్మాణాలతోపాటు పచ్చని పైర్లు, పిల్ల కాలువలు, వ్యవసాయ భూములు అన్నీ ప్రత్యేకమైన ఆకర్షణగా వుంటాయి. వియత్నామ్‌లో అతి పురాతన ఓడరేవు ప్రాంతంగా పేరొందిన ప్రదేశం హోయ్ యాన్. ఎమ్మీకి ఇవన్నీ పరిచయం చేసేందుకు హోయ్ యాన్‌కి చేరుకుంది ఫారెల్. అక్కడ పొలాల్లో అప్పటికే కొందరు పిల్లలు కేరింతలు పెడుతూ ఆటల్లో మునిగిపోయారు. వారిని చూడగానే ఎమ్మీకి ఉత్సాహం రెట్టింపైంది. కొత్త నేస్తాలతో దోస్తీ కట్టేసి పచ్చని వరి పొలాల్లో కలియదిరిగింది. ఆటల్లో అలసిపోయిన ఎమ్మీ అక్కడ పొలాల్లో ఒక బర్రెపై సేద తీరుతున్న దృశ్యాన్ని తన కెమేరాల్లో బంధించింది ఫారెల్. కొత్త వారిని ఎంతో ఆప్యాయంగా పలకరించే హోయ్ యాన్ వాసులకి ఎమ్మీ చురుకు స్వభావం తెగ నచ్చేయడంతో వెదురుతో పెద్ద బుట్ట ఆకారంలో తయారుచేసే పడవ స్వారీని నేర్పించేసారు. 18 నెలల పాటు తలపెట్టిన ఈ యాత్రలో ఇప్పటికే 14 దేశాలని చుట్టిన ఫారెల్ కథ తనలాంటి మాతృమూర్తులెందరికో ప్రేరణనిస్తోంది.

– అద్దేపల్లి శర్వాణి



అంగ్కోర్‌లో



తైపీలో



వియత్నాంలో

కవిత్వం

దృశ్యం... ప్రకృతి చిత్రం

మానవత్వం లేని మొండెంతో
అంతరంగం లేని ఆత్మ
దర్శనమిస్తుంది ....
ఆశల హద్దుల్ని హత్తుకొని
చంద్రకిరణాలు తన చెప్పుల్ని విప్పి
పుడమిని తాకి పులకించింది
నేల తన పచ్చని హస్తాలతో
పిల్ల తెమ్మెరలను కౌగిలించి వెళ్లింది
నిశబ్ద వినీలాకాశంలో
వింత పోకడలతో విపరీత
కాలుష్య భీతితో నింగి
పొగిలి పొగిలి దుక్కించే దృశ్యం ......
కారుమబ్బులు మత్తెక్కి
ఉరుముపాటుకు ఉలిక్కిపడ్డ దృశ్యం ....
వాన చినుకును ఒడిలో చేర్చుకుని
ముత్యపు చుక్కను చేసిన
పత్ర ప్రదర్శన దృశ్యం......?
తీరం దాటాలని ఎగసి ఎగసి
అలసిన కెరటాలు ఓడిపోయాయి
కల్మష ?హృదయపు దుర్గంధాన్ని
భరింపలేని కుసుమం
సుగంధ పరిమళాన్ని వెదజల్లింది

- పెరుమాళ్ళ రవికుమార్
9492406045



పూలు రాలుతూనే వున్నాయి

పూలు రాలుతూనే వున్నాయి
పసి మొగ్గలని కాదు
విరిసీ విరియని పూబాలలని లేదు
అక్షరాలు ఎగురుతున్న నేల మీద
ప్రయాణం కదులుతున్న దారిలోన
పాఠాలు బోధిస్తున్న గదిలోన
పాటలు పాడుతున్న వేదిక మీద
పూలు రాలుతూనే వున్నాయి
పూలకొక పరిమళముంది
పురుగుల్ని కూడా ఆకర్షించే
తీరొక్క పూల సౌందర్యముంది
పూలకు సుకుమారంగా వుండటమే తెలుసు
సువాసనలు వెదజల్లటమే తెలుసు
సున్నితత్వాన్ని ఛిద్రం చేసే పురుగులుంటాయని
సువాసనల్ని కంపుమయం చేసే
మురుగు కాల్వలుంటాయని
పూలకు తెలియదు
ఆంక్షల కంచెలు వేసి
అజమాయిషీల ఇనుప జాలీలు కట్టి
వివక్షల నీళ్లు చిలకరించి
పితృ స్వామ్యపు బోనులో
బోన్సాయి వృక్షాల్లా బంధించి
కట్టుబాట్ల ఇనుప గొలుసులు వేసి
పూలను పెంచుతున్న వైనంలోనే
విషాదముందా
చిన్నతనపు సుకుమారపు బాల్యాన్ని
మగ పిల్లాడని ఆడపిల్లని వేరుగా అంటుకట్టి
మొక్కలా సాకటంలోనే అసలు విషముందా
యువత మెదళ్లపై విష బీజాల
అశ్లీలాన్ని చల్లుతున్న
రంగు రంగుల సినీ పూల
వికృత విన్యాసముందా
పూలు రాలుతూనే వున్నాయి
డబ్బు మదంతో పరుగులెత్తే
ఏనుగుల పాదాల కింద
నలిగి పోతున్నాయి పూలు
ప్రేమ పేరుతో కామాన్ని గాండ్రించే
పోకిరీ పులుల పంజా దెబ్బలకు
గాయపడుతున్నాయి పూలు
పూలు పూసే నేలే కదా దేశానికి పరిమళం
పూలు నేల రాలుతున్న చోట
పూలను నిర్దాక్షిణ్యంగా తెంచి
కన్నీటి నదుల్లోకి విసిరేస్తున్న చోట
పూల భాష తెలిపే కొత్త పాఠమేదో బోధించాలి
పూలే పులులై తిరగబడాలి..!!

- చిత్తలూరి
9133832246

పూల లోకం



- ప్రపంచంలో అతి చిన్న పుష్పం ఉల్ఫియా. ఒక పిన్‌తోనే 12 ఉల్ఫియాలను తలలో పెట్టుకోవచ్చు. కేవలం 0.3 మిల్లీ మీటర్లు ఉంటాయి.

● కమలాన్ని పురాతన ఈజిప్టియన్లు పవిత్ర పుష్పంగా భావిస్తారు. దీనిని అంత్యక్రియల సంప్రదాయాల్లో ఉపయోగించేవారు. నీరు బాగా లభ్యమయ్యే ప్రదేశాల్లో పుష్పించే కమలాలు కరువు కాలంలో కొన్నేళ్లు కనిపించకున్నా తిరిగి నీరు వస్తే వికసించే క్రమాన్ని ఈజిప్షియన్లు పునరుజ్జీవనం-శాశ్వత జీవితానికి చిహ్నంగా చూసేవారు.

● మన కంటికి కనిపించేలా కాకుండా కీటకాలకు మరో రకంగా అనిపిస్తాయి పూలు. పూరేకులపై ఉండే అతినీలలోహిత, పరారుణ నమూనాలు వాటిని ఆకర్షిస్తాయి. ఇవి మన కంటికి కనిపించవు.

తెలుసా

● ప్రపంచంలో 4 లక్షల రకాల పుష్పించే మొక్కలు ఉన్నాయి.

● మల్లె మొక్కలను కొన్ని వేల ఏళ్లుగా పెంచుతున్నారు. పూల నుంచి వచ్చే సువాసనతో పాటు దీని ఆకారం, తెల్లదనం ప్రత్యేకతల్ని చాలా దేశాల్లో శాంతికి చిహ్నంగా భావిస్తారు. దీనిని సౌందర్య సాధనాల్లో, వంటకాల్లో, తైల మర్దనానికి వాడతారు.

● మూన్ ఫ్లవర్స్ (చంద్రుడి పూలు) పగటిపూట ముడుచుకొని రాత్రిపూట మాత్రమే పుష్పిస్తాయి.

● పూలు, పూల మొక్కలు ప్రకృతిలో చాలా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి.

● మనం కూరల్లో వాడే బ్రోకోలీ కూడా ఒక పుష్పమే.

● మిమోసా పూడికా ముట్టుకుంటే ముడుచుకునే లక్షణం గల పాకే మొక్క దీనిని హిందీలో లాంజోతి, షర్మాని, తమిళంలో తోట్టసినింగి, నిన్నసినింగి, తెలుగులో నిద్రగన్నిక అని పిలుస్తారు. దీని ఆకులు ముట్టుకున్న వెంటనే ముడుచుకుని వాలిపోతాయి. మళ్లీ కొన్ని నిమిషాల్లో తిరిగి యథాస్థితికి చేరతాయి. ప్రపంచవ్యాప్తంగా సమశీతోష్ణ ప్రాంతాల్లో కలుపుమొక్కగా పెరుగుతుంది. దీని పువ్వులు చిన్న పోమ్ పోమ్స్‌లా తెల్లటి లేత గులాబీ రంగులో ఉంటాయి.



● థిసిల్ పూలు స్కాట్లాండ్ జాతీయ చిహ్నంగా ఎలా మారాయనేదో పెద్ద వృత్తాంతం. 13వ శతాబ్దంలో వైకింగ్‌ల దాడి నుంచి ఇవి కాపాడాయి. నిద్రలో ఉండగా స్కాటిష్ సేనలను మట్టుపెట్టాలనుకుని రాత్రి వేళ వైకింగ్ ఉత్త కాళ్లతో తీరం నుంచి ప్రవేశించే ప్రయత్నం చేశారు. కానీ మెత్తటి పూల కింద బలమైన ముళ్లుండే థిసిల్‌లను తొక్కి గిలగిలలాడిపోయారు. వీరి హాహాకారాలతో మెలుకువ వచ్చిన స్కాట్‌లు వారిపై దాడి చేసి తప్పించుకున్నారు.

● గంట ఆకారంలో ఉండే అందమైన రంగు రంగు పూలు తులిప్‌లు. పూలే కాదు వీటి బల్బ్‌లు కూడా బాగా విలువైనవి. వాసన, రుచి ప్రత్యేకంగా ఘాటుగా ఉండటంతో తులిప్ బల్బ్‌ను ఉల్లిపాయగా వంటకాల్లో ఉపయోగించుకుంటారు. 16-17వ శతాబ్దాల్లో హాలాండ్‌లో బంగారం కంటే విలువైన వాటిలా చలామణీ అయ్యాయి. తులిప్ జాతిలో మొత్తం 109 రకాలున్నాయి.

● తెలిసినంత వరకు ప్రపంచంలోని అతి పురాతనమైన పుష్పజాతిగా ఆర్కైఫ్రుక్టస్ సినేన్సిస్‌ని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. ఈశాన్య చైనాలో 2002లో బయటపడిన ఓ శిలాజం ఆధారంగా ఇవి రాక్షస బల్లుల యుగం నాటికి చెందినవని లెక్కించారు. నీటి కలువను పోలి ఉన్న ఈ పుష్పం 12.5 కోట్ల సంవత్సరాల క్రితం నాటి ఈ మొక్కలు పుష్పాలను కలిగి ఉండేవి.



● చాలా ఖరీదైన మసాలా దినుసులు, కుంకుమ పువ్వు ఒక రకమైన క్రోకస్ పుష్పం నుండి వస్తాయి.

● పసుపు రంగులో ఉండే చిట్టి పూలు డాండెలియన్‌లు (సింహదంతి) కలుపు మొక్కల్లాగా అనిపిస్తాయి కానీ, దాని పువ్వులు, ఆకుల్లో విటమిన్ ఎ, సి, ఐరన్, కాల్షియం, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేద ఔషధాల్లోను వాడతారు. పాశ్చాత్యులు వీటి రెమ్మలతో వైన్‌ను, కాండంతో కాఫీని తయారుచేస్తారు.

❍ లిల్లీ పూలలోని కాల్షియం ఆక్జాలేట్ పిల్లులకు ప్రమాదకరం. లిల్లీలను తింటే అవి చనిపోతాయి. మనుషులకు కూడా ప్రాణం మీదకు తెచ్చే అవకాశముంది.

❍ పొద్దు తిరుగుడుపై ఫాంటసీ కథలే కాదు సైంటిఫిక్ ప్రయోజనాలున్నాయి చెర్నోబిల్ ఉదంతంలో తేలింది.

❍ ఏంజెల్స్ ట్రంపెట్ అనే విష పుష్పాల్ని దక్షిణ అమెరికా గిరిజనులు కొన్ని కార్యక్రమాల్లో వినియోగిస్తారు. బానిసల్ని, వారి భార్యల్ని సజీవ సమాధి చేసేపుడు పూర్తిగా నిద్రలోకి జార్చే ఈ పూల కషాయాలను వాడేవారట. వీటి వాసన వల్ల దిగ్భ్రమ కలుగుతుందట. ఈ పూలలోని రసాయనాలే కారణం.

❍ మీకెంతో ఇష్టమైన వెనీలా ఫ్లేవర్ ఐస్‌క్రీమ్ రుచి, వాసనల్ని పరిచయం చేసింది మెక్సికోకు చెందిన ప్రాచీన నాగరికులు ఆజ్‌టెక్‌లు. చాక్లెట్‌కు ఫ్లేవర్ ఇచ్చేందుకు వెనీలా విత్తుల్ని వాడారు.

● మధ్య యుగాల నాటి యూరప్‌లో కడుపు నొప్పి నుంచి ప్లేగ్ వ్యాధి వరకు ప్రతి దానికీ యాంజెలికా అనే పూలను వాడేవారు. ప్రతి దానికీ పనిచేసిందో లేదో కానీ ప్రస్తుతం ఔషధ తేనీటిలో వాడుతున్నారు.

● పెరెన్నియల్ డిక్టామ్నస్ ఆల్బస్‌ను గ్యాస్ ఫ్లవర్ అంటారు. వీటి నుంచి కొద్ది కొద్దిగా విడుదలయ్యే ఎథిలిన్ వాయువు మండుతుంది. వాటికవే తగలబడే పొదల్లుగా వీటి సమూహాలను పిలుస్తారు.

● రెండు వేల ఏళ్లనాటికి చెందిన ఈజిప్ట్‌లోని ఓ రోమన్ సమాధి మీద వాడిపోయినా కూడా చెదరని పూల గుత్తి తవ్వకాల్లో బయటపడింది. దీన్ని బ్రిటిష్ మ్యూజియంలో ప్రదర్శిస్తున్నారు.

● అగేవ్ మొక్క వందేళ్లు బతికి చివరిలో ఓ పువ్వును వికసించి చనిపోతుంది. అందుకే దీన్ని సెంచరీ ప్లాంట్ అంటారు.



కథ

అనగనగా ఓ కూరలమ్మ



- గంగాధర్ వీర్ల

9700423737

అలసి అలసి నిద్రపోయిన రాత్రి.. బద్ధకాన్ని చీల్చుకుంటూ లేలేత కిరణాల ఆసరాగా వేకువజాముగా మారేందుకు సిద్ధమవుతోంది. పట్నపు నగిషీల దిద్దుబాటుకు లోనవుతున్న ఆ ఊరు.. పాత వాసనల్ని ఏమాత్రం విడవనట్టుగా ఇంకా పచ్చదనపు పరిమళాల నిగారింపుతోనే ఉంది. పచ్చని చేలల్లోకి బహుళ అంతస్థులు చొరబడుతున్నాగానీ పల్లెసొబగును అంతో ఇంతో కప్పుకున్న ఆ ఊరు కాస్తంత పచ్చగానే కనపడుతోంది.

నిజానికి సగం ఊరు ఎప్పుడో మేల్కొంది. కోడి కూయక ముందే ఊరి మధ్య నుంచి వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. వ్యవసాయ కూలీలు, బయట ఊళ్లల్లో పనులు చేసుకునేవాళ్ళు, ఆటో, ట్రిప్పర్, ఇసుక లారీ డ్రైవర్లకు స్వాగతం పలుకుతున్నట్టుగా రోడ్డుపక్క టిఫిన్ సెంటర్లూ కమ్మటి టీవాసనలతో పొగలు చిమ్ముతున్నాయి. అక్కడక్కడ పాదచారుల నడక, పరుగులు జతగా మరో కొత్తరోజు ఉత్తేజంగా మొదలవ్వడానికి సిద్ధమవుతోంది.

ooo

"కూరలోయ్..కూరలు.. ఆకుకూరలు" ఎక్కడో నాలుగైదు వీధుల చివరి నుంచి ఓ గొంతు మారుమోగుతోంది. వింటుంటే ఆ గొంతు ఆ ఊళ్ళో వాళ్ళందరినీ.. "తెల్లారింది లేవండోయ్" అని మేల్కొలిపినట్టుగా ఉంది. మనసుపెట్టి వింటే "కూరలోయ్.. కూరలు.. ఆకుకూరలు.." అనే పిలుపులో ఏదో హృద్యమైన లయ ధ్వనిస్తోంది. ఒక్కొక్క వీధిని దాటుకుంటూ ఆ లయ శృతిపక్వంగా సాగిపోతోంది.

ఉదయపు నడక వేగంగా సాగుతూనే ఉందిగానీ.. కూరలమ్మ గొంతు వినబడుతున్నప్పుడు మాత్రం శ్రీనివాసరావు నడకలో కాస్తంత వేగం తగ్గుతోంది. ఎందుకో.. ఆ కూరలమ్మను దగ్గరగా చూడాలని చిన్నపాటి ఆసక్తి. ఆమె.. ఎక్కడో వీధి మలుపులో ఉన్నట్టుంది. "కూరలోయ్ కూరలు.. ఆకుకూరలు" అనే పిలుపు స్పష్టంగా వినపడుతుందిగానీ, మనిషి మాత్రం కనపడ్డంలేదు.

పోనీ ఆమె కనపడేదాకా.. అక్కడే కాసేపు ఆగుదామనుకుంటే.. తనతోపాటు అడుగులో అడుగులు వేస్తున్న ఉదయపు నడక మిత్రులకు ఏం చెప్పాలి? "బావుండదులే.. వాళ్ళంతా ఏదో అనుకోవచ్చు" అని మనసులోనే సర్దిచెప్పుకుని ముందుకుసాగాడు శ్రీనివాసరావు.

కూరలమ్మ గొంతు వినడం శ్రీనివాసరావుకి ఇది మొదటిసారి కాదు. గత కొన్ని రోజులుగా వింటూనే ఉన్నాడు. తూర్పు దిక్కున పొద్దురావడం కాస్త ఆలస్యం కావొచ్చేమోగానీ.. "కూరలోయ్ కూరలు.. ఆకు కూరలూ.." అన్న పిలుపు మాత్రం ఈమధ్య కాలంలో ఏరోజూ అతడి చెవి దాటిపోవడం లేదు.

"ఆ గొంతుతో ఏదో అనుబంధం ఉండే ఉంటుంది. లేకపోతే.. ఎవరో తెలియని, అస్సలు పరిచయమే లేని కూరలమ్మ పిలుపు వింటుంటే.. వేసే అడుగులో వేగం తగ్గడమేంటి? విన్నప్పుడల్లా ఏవేవో జ్ఞాపకాల్ని సుతారంగా తడుముకోవడం ఏమిటి?" ఇలా శ్రీనివాసరావు ఆలోచనల మదింపు నడకతోపాటే కొనసాగుతోంది.

ooo

తెలుగు రాష్ట్రాలు రెండుగా విడిపడ్డాక.. ఉద్యోగ బదిలీలో భాగంగా శ్రీనివాసరావు హైదరాబాద్ విడిచి రావాల్సి వచ్చింది. సుమారు పదిహేనేళ్ళు అక్కడే జీవితం సాగిపోయింది. మంచో చెడో మళ్లీ ఇన్నాళ్ళకు.. పుట్టిపెరిగిన

ప్రాంతానికి రావడం సంతోషంగా ఉంది.

భాగ్యనగరంతో పెనవేసుకున్న బంధాన్ని ఉన్నపళంగా తెంచుకోవడం కష్టమే. అయినా.. మళ్లీ మట్టివాసన పంచన జీవితం గడిపే అవకాశం వచ్చినందుకు మనసులో ఏదో తృప్తి. శ్రీనివాసరావు పనిచేసే కార్యాలయం విజయవాడ టౌన్‌లో ఉంది. అద్దెకు ఉంటున్న చోట నుంచి నలభై నిమిషాలకు పైగా ప్రయాణం చెయ్యాలి. సొంతవాహనమైతే పర్వాలేదు. బస్సు, ఆటో అయితే రెండు మూడు వాహనాలు మారాల్సిందే. ఇవన్నీ రోజువారి ప్రయాణంలో ఉండే చికాకులు. కొంచెం రిస్క్ అయినా పర్వాలేదు, పల్లె వాతావరణానికి దగ్గరగా ఉండాలనే కోరికతో నగరానికి దగ్గరగావున్న రామాపురం గ్రామంలో ఏరికోరి ఇల్లు అద్దెకు తీసుకున్నాడు శ్రీనివాసరావు. అలా అనుకోవడానికీ కారణం ఉంది.

పల్లెటూళ్లో అయితే చిక్కని పాలు దొరుకుతాయి. తెల్లారకముందే తోటలో కోసి తెచ్చిన తాజా ఆకుకూరలు, కూరగాయలు దొరుకుతాయి. సీజన్లో వచ్చే మామిడి, తాటికాయ, ముంజలు, బురగుంజు, సీతాఫలాలు, రేగుపళ్ల సంగతి సరేసరి. ఇక పొద్దు పొద్దున్నే కళాత్మకంగా స్వాగతించే వీధుల్లోని కళ్లాపి ముగ్గులు, ఆత్మీయంగా పలకరించే ఇరుగుపొరుగు మాటల కలివిడితనం.. ఇవన్నీ పల్లె సంస్కృతిలో ఒక భాగం. పట్నం వదిలి తిరిగి పల్లెటూర్లో గడపడం మొదలయ్యాక, ఒకప్పుడు బాల్యంలో గడిపిన పల్లెపట్టు స్మృతులన్నీ శ్రీనివాసరావుకి ఒక్కొక్కటిగా తిరిగి అనుభవంలోకి వస్తున్నాయి.

○○○

“పోపులో వేయించిన తోటకూర వేపుడుని వేడి వేడి అన్నంలో కలిపి అమ్మ నాలుగు ముద్దలు నోటికందించిన రోజులు, ఎంతో ప్రేమతో కొసరికొసరి వడ్డించిన ఆ కమ్మని రుచుల్ని జీవితంలో మర్చిపోగలమా!. రోట్లో రుబ్బిన గోంగూర పచ్చడి రుచి గుర్తు చేసుకుంటే.. ఇప్పటికీ గుటకలు వేయాల్సిందే. ఇక తోటకూర పులుసైతే పప్పుచారులా జుర్రుకుని ఆవురావుమంటూ తినేవాళ్ళం” ఇలా ఒక్కొక్కటిగా చిన్నప్పటి జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి. బాల్యంలో ఆ పచ్చని రుచుల్ని ఇంటికి మోసుకొచ్చిన నాటి మంగమ్మ రూపాన్ని ఇప్పుడు ఈ కూరలమ్మలో వెదుక్కుంటున్నాడు శ్రీనివాసరావు.

“జీవిత ప్రయాణంలో పట్నానికి వలసొచ్చాక ఒకనాటి పచ్చని రుచులన్నీ రైతుబజార్‌కి వెళ్లి, వెదికి వెదికి తెచ్చుకుంటేగానీ దొరకనంత దూరంగా జరిగిపోయాయి. రోజువారి జీవితం అంతకంతకు యాంత్రికమైన నేపథ్యంలో ఆకుకూరల్ని ఓపిగ్గా తరిగి, శుభ్రం చేసేంత ఓపిక జనాల్లో ఇప్పుడెక్కడుంది” ఇలా గతంలొంచి వర్తమానంలోకి తొంగిచూస్తూ.. అప్పటికీ ఇప్పటికీ మనిషి జీవనశైలిలో వచ్చిన మార్పుల్ని బేరీజు వేసుకో సాగాడు శ్రీనివాసరావు.



○○○

ఆదివారం. కాస్తంత తీరుబడి దొరికిన రోజు.

“కూరలోయ్.. కూరలు.. తోటకూర.. గోంగూర.. బచ్చలికూర, పాలకూర..” వాకింగ్ సమయంలో రోజూ వింటున్న గొంతే. వాళ్ళ వీధిలోకే కూరలమ్మ వస్తుందని శ్రీనివాసరావుకి స్పష్టంగా తెలుస్తుంది. అంతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా..

“మాధవీ.. ఏవో ఆకుకూరలొచ్చినట్టున్నాయ్.. ఆమెను పిలిచి ఏమైనా కూరలు తీసుకోకూడదూ” దాదాపు ఆజ్ఞాపించినట్టుగానే భార్యతో అన్నాడు శ్రీనివాసరావు

“ నాకు.. ఆకుకూరలతో కూరలు చేయడం రాదని మీకు తెలుసుగా..” అంది మాధవి.

“రాదనుకో, రాకపోతే.. ఇక తినడం మానేస్తామా.. పక్కింటోళ్ళనో.. ఎదురింటోళ్ళనో అడిగి తెలుసుకోవాలిగాని. ముందు ఆ కూరలమ్మాయిని పిలిచి.. తోటకూరో, గూంగూరో ఏదో ఒకటి తీసుకో.. ఎలా వండాలో తర్వాత చూద్దాం” వీధివైపుకి ఆత్రంగా తొంగి చూస్తూ అన్నాడు శ్రీనివాసరావు.

“ఆమె అమ్మాయికాదు.. ఆంటీ..” మాధవి మాటల్లో వ్యంగ్యం ధ్వనించింది.

“సరేలే.. ఏదో ఒకటి.. నువ్వు పిలుస్తావా.. నన్ను పిలవమంటావా?” నవ్వుతూనే అన్నాడు శ్రీనివాసరావు.

“ ఏవండోయ్.. కూరలు.. ఇయ్యాల తీసుకోండమ్మా..” అంటూ ఇంటి ముందుకొచ్చి అడిగింది కూరలమ్మ. భర్తను ఓరకంట చూస్తూ వీధిగుమ్మం వైపు వెళ్లింది మాధవి.

“ఏవండోయ్.. డైనింగ్ టేబుల్ పైనున్న పర్స్ లో.. ఇరవై రూపాయలున్నాయి.. తీసుకురండి” అంటూ భార్య పిలవగానే, కూరలమ్మను చూడాలనే ఆత్రంతో వడివడిగా బయటకొచ్చాడు శ్రీనివాసరావు.

కూరలమ్మాయ్ వయసు.. నలభై ఏళ్ళలోపే ఉండొచ్చు. రోజూ వింటున్న గొంతుకు తగ్గట్టే ఉంది ఆమె రూపం. రెండు పదిరూపాయల నోట్లను భార్య చేతికి అందిస్తూ.. కూరలమ్మను ఆరాధనగా చూశాడు శ్రీనివాసరావు.

" ఏమ్మాయ్.. ఏ ఊరు మీది..??" వెదురుతట్టలో ఆకుకూరల్నిసర్దుకుంటూ.. పైకి లేవబోతున్న కూరలమ్మను అడిగాడు శ్రీనివాసరావు. భార్య మాధవి కళ్లల్లో దాగిన ఈసడింపు పట్టించుకోకుండానే కూరలమ్మ సమాధానం కోసం ఎదురు చూస్తూ.

" ఈ ఊరేనండీ.." భయం, సిగ్గు కలగలిపిన స్వరంతో చెప్పింది కూరలమ్మ.

" నీపేరేంటీ.. మీ భర్త ఏంచేస్తాడు..?" అని అడుగుతుంటే, కూరలు అమ్మే ఆవిడతో తన భర్త అలా మాటలు పొడిగించడం ఇష్టంలేనట్టుగా సరసరా వంటింట్లోకి వెళ్లిపోయింది మాధవి.

" మా ఆయనదీ ఇదే పని.. ఇప్పుడు వొంట్లో బాగుండక.. ఇంటికాడే ఉంటున్నాడయ్యా.. రంగయ్య కూరలమ్మడం మానేశాక.. ఇంట్లో చానా కట్టమవుతుంది" నిట్టూర్చింది కూరలమ్మ.

" ఇంతకీ నీపేరు చెప్పావు కాదు.. " పేరు తెలుసుకోవాలన్న కుతూహలంతో మరోసారి అడిగాడు శ్రీనివాసరావు. వంటింట్లో ఉన్న మాధవి భర్త మాటలు ఓ కంట గమనిస్తూనే ఉంది.

"అమ్మ, అయ్యాపెట్టిన పేరు సుజాత. బడిలో కూడా నా పేరు సుజాతే. కానీ ఇయ్యాల నా పేరు ఎవ్వరికీ తెలియదయ్యా.. అంతా కూరలమ్మాయ్.. అనే పిలుత్తారు" నవ్వుతూనే చెప్పింది సుజాత.

"పిల్లలున్నారా..." అన్న మరో ప్రశ్నకు "ఉన్నారయ్యా.. ఆళ్ళ గురించే నా దిగులంతా.. పెద్దది పది. చిన్నోడు ఏడో క్లాసు. ఇయ్యాల్దాకా.. ఆళ్ళ చదువులు బాగానే సాగినాయి, కానీ రేపెట్టా అనేదే నా బెంగ అయ్యగారు" కూరలతట్ట తలపైకెత్తుకోబోతూ అంది సుజాత.

" ఇదిగో మాధవి.. కొంచెం టీ పెడతావా? సుజాతక్కూడా పెట్టు" అని భర్త అనగానే లోపల్నుంచి తన్నుకొస్తున్న కోపాన్ని అణచుకుంటూ "సరే.. సరే.. పెడతాలే" అని గట్టిగానే బదులిచ్చింది భార్య.

" అయ్యా.. వద్దయ్యా.. " మొహమాట పడుతూ అంది సుజాత.

"పర్వాలేదమ్మాయ్.. తాగు.. మా మాధవి టీ బాగా పెడుతుందిలే.. తాగి వెళ్దువు" అనగానే "నోట్లో గుక్కుడు వేడి నీళ్లు పడితే ఇంకా నాలుగైదు వీధులు తిరగడానికి ఓపికవుతుంది" అని మనసులో అనుకుంటూ కూరలగంప పక్కనపెట్టి ఒద్దికగా గుమ్మం మెట్లమీద కూర్చుంది సుజాత.

ooo

" అయ్యా ఊళ్లో పొలాలన్నీ ఇంక ఉండవంట కదా.. భూములన్నీ ప్రభుత్వమోళ్ళు కొనేసి.. పెద్దపెద్ద ఆఫీసులు కట్టేత్తారంట కదా.." టీగ్లాసుకి చీర కొంగుకు చుట్టుకుంటూ అమాయకంగా అడుగుతుంటే శ్రీనివాసరావు మనసు చివుక్కుమంది.

"రంగయ్య మంచానపడినా .. బెదిరిపోకుండా నాలుక్కూరలమ్ముకుంటూ.. సంసారం గుట్టుసప్పుడు కాకుండా నెట్టుకొత్తున్నా.. రేపు ఈ పొలాల్లో కూరలేయకపోతే.. మాలాంటోళ్ళం ఎట్టా బతకాలి" కూరలమ్మ సుజాత అడుగుతుంటే శ్రీనివాసరావుకి ఏం చెప్పాలో తెలియడం లేదు.

" అదేదో రాజదానంట.. అది కట్టేముందు మాలాంటోళ్ళ గురించి కూడా గవర్నమెంటోళ్ళు కూసింత ఆలోచించాలయ్యా.. ఇప్పుడు నాలుక్కూరలు రైతులు పండిత్తన్నారు కాబట్టి.. మాబోటోళ్ళం నాలుగు వీధులు తిరిగి కూరలమ్ముకుంటన్నాం.. ఈపొలాలన్నీ దున్నేసి భవనాలు కట్టేత్తే మేం ఏడనుంచి కూరలు తెచ్చుకొని అమ్ముకోవాలి? మాకా ఏరే పని చేతకాదాయే.. రంగయ్యను సూత్తే మంచానపడి చానా రోజులయ్యింది. పిల్లల గతేందయ్యా మరి?" కళ్లను తుడుచుకుంటే బావుండదేమో అనుకుందో ఏమోగానీ చెంపలపై వాలుతున్న కన్నీళ్ళను అలాగే వదిలేసి, గబాల్న కూరలగంప పైకెత్తుకొని "వెళ్తానయ్యా.. " అంటూ భారంగా కదిలింది సుజాత.

"కూరలోయ్ కూరలు.. ఆకుకూరలు" అనుకుంటూ కూరలమ్మ తిరిగి వెళుతుంటే..

" సరేనమ్మా.." అని చెప్పాలనిపించినా శ్రీనివాసరావుకి ఎందుకనో గొంతు పెగల్లేదు. కూరలమ్మ వీధిమలుపు దాటేవరకూ నిశ్చేష్టుడై అలా చూస్తూనే ఉండిపోయాడు.

అప్పటిదాకా తన భర్త, కూరలమ్మ మధ్య జరిగిన సంభాషణంతా వంటగదిలోనే ఉంటూ ఒకింత అనుమానంతో వింటున్న మాధవి మనసు కూడా భారంగా మారిపోయింది. ఆ ఇంట్లో కాసేపు మాటలులేని నిశ్శబ్దం.

"రేపటి రోజున ఆ..కూరలమ్మ పచ్చని జీవితం ఏమవుతుంది?" ఇద్దరిలోనూ ఇదే ఆలోచన.

బారెడు పొద్దెక్కుతున్నా.. ఇంకా ఏ వీధిలోనో "కూరలోయ్ కూరలు.." అన్న గొంతు లీలగా వినపడుతూనే ఉంది. కాదు.. కాదు.. సమాజాన్ని ఏదో ప్రశ్నిస్తున్నట్టుగా ధ్వనిస్తోంది.

అమ్మ కట్టిన ఇల్లు

మ్యూజిక్, మూవీలు కొత్త విషయాల కోసం అందరూ యూట్యూబ్‌ని తెగ ఉపయోగించేస్తుంటారు. కానీ అమెరికాలోని ఆర్కెన్సాస్‌కి చెందిన కారా బ్రూకిన్స్ యూట్యూబ్ చూస్తూ సొంతిల్లు కట్టేసింది. కుటుంబ కలహాలు, భర్త వేధింపులని భరించలేక 2008లో తన ముగ్గురు పిల్లలతో కలిసి భర్త ఇంటి నుండి బైటికొచ్చింది కారా. ఓ చిన్న ఇంటిని అద్దెకు తీసుకుంది. ఇరుకు గదుల్లో నలుగురు తలదాచుకోవడం కష్టమవడంతో కొత్త ఇల్లు కొనుగోలు చేయాల నుకుంది. ఇంటి నిర్మాణానికి తగినంత డబ్బు లేక ఇంటి స్థలాన్ని మాత్రమే కొనగ లిగింది కారా. ఇక ఇల్లు కట్టడం సాధ్యపడ దని తెలిసినా కొత్త మార్గాల అన్వేషణ మొదలు పెదలు పెట్టింది కారా. ఒక రోజు రోడ్డు మార్గంలో వెళుతున్న కారాకి... పెద్ద గాలులకి

ముక్కలైన ఒక చెక్క ఇల్లు కనిపించింది. సగ భాగం పాడైపోయినా మిగిలిన భాగం ద్వారా ఆ ఇంటిని అమర్చిన విధానాన్ని తెలుసు కోగలగడంతో తనకో కొత్త ఆలోచన తట్టింది. అలా తక్కువ ఖర్చులో ఒక చెక్క ఇల్లు కట్టాలనుకుంది. అది కూడా సొంతగా తన పిల్లలతో కలిసి ఇల్లు కట్టేసుకోవాలనుకుంది. మరి ఇల్లు కట్టే విధానం ఎవరు నేర్పుతారు. అతకు ముందు ఏ అనుభవం లేదు. ఆలోచనలో పడిన కారాకి యూట్యూబ్‌లో భవన నిర్మాణానికి సంబంధించిన ట్యుటోరియల్స్ వీడియోలుంటా యని తెలిసింది. ఇంటి ప్లానింగ్, ఆర్కిటెక్చర్, కాంక్రీట్ మిక్సింగ్‌తోపాటు కావాల్సిన వస్తువులకి సంబంధించిన అన్ని విషయాలని యూట్యూబ్ ద్వారా తెలుసుకునేది. ప్లానింగ్ ఖర్చు నుంచి వృథా ఖర్చులన్నిటినీ తగ్గించు కుంటూ చకచకా పని పూర్తిచేస్తున్నా అది పిల్లలకి నచ్చు తుందో లేదోననే అనుమానం వెంటాడేది. మూడు కార్ గ్యారేజ్‌లు, ఒక వర్క్‌షాప్‌తో పాటు ఐదు పడక గదులతో పాటు ఓ లైబ్రరీని పోలుండే.. ఆ ఇంటి నిర్మాణా నికి పిల్లలు కూడా సాయపడ్డారు. తొమ్మిది నెలల్లో తను అనుకున్న విధంగా రెండంతస్తుల కలప గృహాన్ని కట్టేసి 'ఇంక్‌వెల్ మేనర్' పేరు పెట్టింది కారా. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ సైతం పటిష్టమైన ఆ ఇంటి నిర్మాణ శైలిని చూసి ఆశ్చర్యపోయాడట. తక్కువ ఖర్చుతో సొంతింటిని నిర్మించిన బ్రూకిన్స్ కుటుంబం అనుభవాలన్నిటినీ ఒక పుస్తక రూపంలోకి తెచ్చి తనలాంటి వారికి సాయపడాలనుకుంటోంది కారా.

సౌందరనందము



రచయిత : పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావు
వెల : 70/-,
పేజీలు : 89
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్, విశాలాంధ్ర, ప్రజాశక్తి బుక్ హౌస్‌లు

ఇరవయ్యవ శతాబ్దంలో తెలుగులో జంట కవిత్వం బాగా వికసించింది. ఆ శతాబ్దంలో ప్రసిద్ధిలోకి వచ్చిన జంట కవులు పింగళి లక్ష్మీకాంతం, కాటూరి వేంకటేశ్వరరావు. వారి కృతి 'సౌందరనందము'. గౌతమబుద్ధుని సందేశాన్ని మనోహరంగా చిత్రిస్తుందీ కావ్యం. ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో ఉత్తమ కృతులలో ఒకటి సౌందరనం దము, భారతీయ సాహిత్యంలో అత్యుత్తమ కృతులను ఎంపిక చేసి, ఆయా కృతుల గురించి పరిచయ వ్యాసాలు వ్రాయించి ఢిల్లీలోని నేషనల్ బుక్ ట్రస్ట్ Masterpieces of Indian Literature అనే పేరుతో బృహద్గ్రంథాన్ని 1997లో ప్రచురించింది. అట్లా ఎంపికై విశ్లేషింపబడిన కృతుల్లో సౌందరనందనమొకటి.

రచయిత : బి.ఎస్.రాములు
వెల : 200/- **పేజీలు :** 303
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్, నవచేతన బుక్ హౌస్, ప్రజాశక్తి బుక్ హౌస్, నవ తెలంగాణ బుక్ హౌస్
(అన్ని బ్రాంచీలలో)

సామాజిక జీవన ప్రతిబింబాలు

ఈ సంపుటిలో మనిషి జీవితంలోని స్నేహం, ఆప్యాయత, ప్రేమ, దాంపత్యం, ప్రణయం, అనుబంధం అనే అంశాలకు ప్రాధాన్యమిస్తూ డి.రామలింగం రాసిన కథలు వాస్తవికతకు దగ్గరగా ఉన్నాయి. పలువురి ప్రవర్తనలో అంతరాల్ని సామాజిక జీవన ప్రతిబింబాలను ఆయన కళ్లకు కట్టారు. సెలవుల్లో ఓసారి మా ఊరొచ్చి వెళ్లమని తనతో పాటు చదువుకునే ఇందిర ఆహ్వానం మేరకు అతడు ఆమె ఇంటికి వెళ్తాడు. ఇందిరకు ఓ ముసలి తండ్రి, ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారని తెలుసుకుంటాడు. అర్ధరాత్రి దాటాక ఆమె తన గదిలో ఏడుస్తుండడం పక్క గదిలో పడుకున్న అతనికి వినిపిస్తుంది. ఆమె వద్దకు వెళ్లి విషయమేమిటని ప్రశ్నిస్తాడు. తమకెవ్వరూ ఆత్మీయులు లేరని నీలో మాత్రమే కనిపిస్తున్నారని అనడంతో అతను చలించిపోతాడు. కేవలం ఆత్మీయుడనే కాదు.. నిన్ను పెళ్లాడి మీ కుటుంబంలో ఒకడినై పోతానని చెప్పి అతను ఓదార్చిన 'గమ్యస్థానం' కథ ఏకబిగిన చదివిస్తుంది. సిటీ బస్సుల్లో ప్రయాణం, సాహిత్య సభలు, నాటకాల్లో కలిసి పాల్గొనడంతో కాలేజి విద్యార్థులైన వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. ఆమె ప్రేమలో పడిన అతను ఆ అమ్మాయిని లేడీస్ హాస్టల్లో కలవడానికి వెళ్లగా ఆమె అక్కడ మరో అబ్బాయితో సరసాలాడుతూ కనిపిస్తుంది. ఊహించని ఈ పరిణామాన్ని తట్టుకోలేక ఆమెకు గుడ్‌బై చెప్పి రావడాన్ని 'కాగితపు పడవలు' కథలో వైవిధ్యంగా చిత్రించారు. పక్క పోర్షన్లో అద్దెకుండే సరళ, విజయలక్ష్మి కుటుంబాలు అన్యోన్యంగా ఉండడాన్ని ఇంటి యజమాని మహాలక్ష్మమ్మ జీర్ణించుకోలేక పోతుంది. తల్లికి బాగోక సరళ ఊరెళ్లగా ఆమె భర్తతో విజయలక్ష్మి చనువుగా ఉండడాన్ని సరళ తిరిగొచ్చాక ఆమెకు అనుమానం కలిగేలా మహాలక్ష్మమ్మ నూరిపోస్తుంది. దీంతో ఆ రెండు అద్దె వాటాల మధ్య సంబంధాలు తెగిపోవడం 'భంగపడిన రాగబంధాలు' కథలో అద్దె కుటుంబాల వారి అంతర్మథనాలకు అద్దం పట్టేలా ఉంది. పిసినిగొట్టుగా పేరొందిన సుందరమ్మ ఇంటికి చుట్టం చూపుగా మేనల్లుడు గోపాలం వస్తాడు. ఇతని రాకతో ఖర్చులు పెరిగాయని అతన్ని వదిలించుకోవాలని జ్వరం వచ్చినట్టు నాటకమాడుతుంది. గోపాలం వెంటనే ఓ డాక్టరును తీసుకు వచ్చి చూపిస్తాడు. ఆమెకు బాగోలేదని తన తల్లిని, పని మనిషిని సైతం తన ఊరు నుంచి రప్పిస్తాడు. ఈ విధంగా వీరందరికయ్యే ఖర్చులు తడిసి మోపెడు కావడంతో సుందరమ్మకు కంగారు పట్టుకుంటుంది. వీరంతా తిరిగి వెళ్లేటపుడు వారడిగిన రైలు చార్జీలు, దారి ఖర్చులు ఇవ్వకూడదని సుందరమ్మ అనుకున్నా ఇవ్వకుంటే మరికొన్నాళ్లు ఇంటిలోనే ఉంటారని భయపడి ఇచ్చి సాగనంపే 'అత్త - అల్లుడు' కథ సరదాగా సాగుతుంది. కావాలని వచ్చిన తనను అతను తిరస్కరించడాన్ని ఆమె తీవ్ర అవమానంగా భావించి మానసికంగా కృంగిపోతుంది. ఆమెకు వేరే వ్యక్తితో వివాహమై గర్భం దాల్చుతుంది. ప్రసవవేదనకు మనోవేదన తోడై ఆమె తనువు చాలించడం 'ప్రాప్తం లేదు' కథలో ఆమె స్వభావాన్ని తెలియజేస్తుంది. భార్య పుట్టింటికి వెళ్లడంతో భర్తకు ఆమె విలువ, అవసరం తెలిసి రావడం, ఓ మధ్య తరగతి ఉద్యోగస్థుడి జీవితంలోని పార్శ్వాలను 'భార్యోపహతుడు' కథలో రచయిత తెలియపరిచారు. మిగిలిన కథలూ ఆసక్తికరంగా చదివిస్తాయి.

-టి.డి. ప్రసాద్



రచయిత : డి.రామలింగం కథలు
పేజీలు : 96
వెల : 70
ప్రతులకు : నవచేతన పబ్లిషింగ్ హౌస్
నవచేతన బుక్ హౌస్
విశాలాంధ్ర బుక్ హౌస్
నవతెలంగాణ బుక్ హౌస్

ఒక చీర ఒంటిపై ఉంటే మరో చీర దండెంపై ఉండే పేదరిక చిత్రాలు ఇంకా క్లిక్‌మంటూనే ఉన్నాయి. మరో వైపు ఓసారి కట్టి తీసేసే ధనస్వామ్య ఫ్యాషన్ల పిచ్చీ క్లిక్‌మంటూనే ఉంది. సజీవ చిత్రాలుగా అవార్డులందుకుంటోన్న ఈ జీవిత విచిత్రాల్ని బాగా తేరిపారా చూశారేమో 'శారీ డోనర్లు'గా మారి పేదింటికి సారె పంపిస్తున్నారు అమ్మలు కొందరు.

సేవ

పేదింటికి సారె

చీర భారతీయ సంస్కృతిని ఆరు మీటర్లలో చుట్టేస్తుంది. హుందాతనాన్ని గౌరవాన్ని పెంచే చీరకట్టు భారత స్త్రీకి మిగతా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ఎన్నో కారణాలతో ఆ చీరకట్టు కనుమరుగవుతోన్న ఈ వస్త్రధారణకు పూర్వవైభవం తెచ్చేందుకు కొందరు మహిళలు సామాజిక మాధ్యమాల్లో కొన్ని వేదికలు తయారుచేసుకున్నారు. అనుభవాలు, అనుభూతుల కలబోతల మాటల్లో పేదింటి అమ్మ దుస్థితి కన్నీరు తెప్పించింది. ఆ వేదికలన్నీ ఒక్కటై సారెను పంపుతున్నాయి.. చీరనూ కాపాడుకుంటున్నాయి. ఒడిశాకు చెందిన మీనాక్షి గుప్తా వీరిలో ఒకరు. గుప్తా తగ్గిపోతున్న చీరకట్టుకు మళ్లీ శోభ తేవాలనే ఉద్దేశంతో 'యువర్ శారీ ఫర్ డిగ్నిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరకట్టు విషయాలను తెలుసుకునేందుకు ఒకసారి గ్రామీణ ప్రాంతాల్లోనున్న మహిళలను ఆమె కలిసింది. రెండు చీరలతోనే కాలాన్ని వెళ్లదీస్తున్న వారు ఎందరో కనిపించారు. ఒక చీర ఒంటిపై, మరో చీర దండెంపై ఆరుతున్న వాస్తవం ఆమె మనసును కలచి వేసింది. వెంటనే ఆమె మనస్సులో ఒక ఆలోచన తట్టింది. తమ వేదికల ద్వారా ప్రచారం చేసి ఎక్కువగా వినియోగించని చీరల్ని సేకరించి ఎందుకు ఇవ్వకూడదనుకుంది. ఆ అలోచనల నుంచి పుట్టిందే గూంజ్ సంస్థ. గుప్తా తన భర్త అన్సుతో కలిసి 1999లో 'గూంజ్' సంస్థను స్థాపించింది. వాడినా పాడవని చీరలను సేకరించారు. చిన్న చిన్న మరమ్మతులయ్యాక శుభ్రం చేసి చక్కగా ఇస్త్రీ చేసి అవసరమైన వారికి అందిస్తారు. నాడు 67 రకాల వస్త్రాలతో ప్రారంభించిన గూంజ్ సంస్థ నేడు ప్రతి సంవత్సరం 1500 టన్నులకు పైగా మెటీరియల్‌ను సేకరించే స్థాయికి ఎదిగింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మాత్రం చీరలే కాక అన్ని వస్త్రాలను తిరస్కరించకుండా స్వీకరిస్తారు. సేకరించిన చీరెలను ఒడిస్సా, బీహార్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలోని పేద ప్రజలకు పంపిణీ చేశారు.

కూతురి పెండ్లికి ఖరీదైన బట్టలు కొనివ్వాలని కోరిక ఉన్నా, కొనివ్వలేని కడుపేదరికంలో మగ్గుతున్న తల్లిదండ్రులెందరో ఉన్నారు. అలాంటి వారి మనోవేదనను అర్థం చేసుకుని గడి విప్పని చీరెల్ని ప్రత్యేకంగా సేకరించి అందిస్తారు. కొని ముహూర్తం, సందర్భం చూసుకుని కట్టేనాటికి పాత ఫ్యాషనైపోయిందని అలాగే బీరువాల్లో వదిలేసే వాళ్లుంటారు. వారి నుంచి రంగురంగుల ఆకర్షణీయమైన బార్డర్లు, ఎంబ్రాయిడరీ వర్క్ ఉన్న చీరెలను సేకరించి పెళ్ళికానుకగా 'వెడ్డింగ్ కిట్'తో కలిపి అందజేసి వారి భారాన్ని తగ్గిస్తారు శారీ డోనర్స్.

చీర బంధం

త్రిస్సూర్‌కు చెందిన పాయల్ తాల్‌రెజా, అన్నపూర్ణి అనే ఇద్దరు మహిళలు 2015లో 'శారీయల్ ప్యాక్ట్' అనే పేరుతో ఫేస్‌బుక్‌లో ఒక పేజీని ప్రారంభించి అందులో 920 మంది మహిళలను సభ్యులుగా చేర్చుకున్నారు. ప్రతి సభ్యురాలు ఏడాదికి కనీసం మూడు చీరలు దానం చేయాలనే షరతు ఉండటంతో చీరలు బాగా పోగవుతున్నాయి. గతేడాది వీరు 250 చీరలను 'గూంజ్' సంస్థకు విరాళంగా ఇచ్చారు. ఇటీవల శారీయల్ ప్యాక్ట్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా దాతలు విరాళంగా ఇచ్చిన ఖరీదైన 53 కొత్త చీరెలను అమ్మగా వచ్చిన 3 లక్షల నగదును హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమానికి విరాళంగా ఇచ్చారు.

పూణేలో డాక్టర్ మనేరికర్ ఏర్పాటు చేసిన 'పూర్ణమ్ ఎకో విజన్' అనే మరో సంస్థ కేవలం చీరలనే కాక వాడేసిన పేపర్లు, బొమ్మలు, బట్టలు సేకరిస్తారు. వాటిని రీసైక్లింగ్ చేసి గుడ్డ సంచులు, రగ్గులు, ఫైల్ కవర్ల లాంటి కొత్త ఉత్పత్తులను తయారుచేస్తారు. సేకరించిన వస్త్రాలను మహారాష్ట్రలోని మెల్ఘాట్‌లో వస్త్రాల బ్యాంక్ అనే పేరుతో పంపిణీ చేస్తారు. ఎక్కువమంది ఇచ్చే చీరలు తక్కువసార్లు కట్టుకున్నవి, ఖరీదైన చీరలనే ఇస్తుంటారు. మరికొంతమంది కొత్త చీరలనే ఇస్తుంటారు. కొంతమంది చనిపోయిన అమ్మ, అమ్మమ్మల గుర్తుగా చీరలు పంచమని ఇస్తుంటారు.

చాలామంది మహిళలు పండుగలు, కుటుంబంలోని చిన్న చిన్న ఫంక్షన్లకు కొత్త చీరెలు కొనుక్కోవాలనుకుంటారు. కానీ అందరికీ కొనే స్థోమత ఉండదు. అలాంటి వారి కోసం ఆర్కిటెక్ట్, డిజైనర్ వందన అగర్వాల్ అహమ్మదాబాద్ మురికివాడలోని చిన్న గదిలో ప్రత్యేకమైన శారీ లైబ్రరీ ఏర్పాటు చేసింది. సేకరించిన చీరలను బాగా ఉతికి, ఇస్త్రీ చేసి ర్యాక్‌ల్లో భద్రపరుస్తారు. ఒక్కొక్క ర్యాకులో 150 చీరలు పేరుస్తారు. వీటిని శారీ లైబ్రరీ నుంచి 25 రూపాయల అరువుపై తీసుకెళ్తుంటారు. ఇందులో భాగంగానే గ్రామశ్రీ అనే కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుపేద మహిళలకు గుజరాతీ హస్తకళలు తయారుచేసి డబ్బు సంపాదించుకోవడానికి సహాయపడుతుంది. శారీ లైబ్రరీ నోటి మాటల ద్వారానే బాగా ప్రచారంలోకి వచ్చింది. గతంలో కంటే ఇప్పుడు చీరెలను దానం చేసే వారి సంఖ్య బాగా పెరిగింది. వీరందరూ కేవలం దాతలు ఇచ్చిన పాత చీరెలేగాక కొత్త చీరలు కూడా కొని ఇస్తుంటారు.

కుమారి.ఎన్

మటన్ నిహారి



కావాల్సిన పదార్థాలు

మటన్-కేజీ
నూనె-2 టేబుల్ స్పూన్లు
యాలకులు-4
దాల్చిన చెక్క పొడి-చెంచా
బిర్యానీ ఆకులు-2
పసుపు-చెంచా
నీళ్లు-పావుకప్పు
అల్లం, వెల్లుల్లి ముద్ద-చెంచా
ధనియాలపొడి, కారం-చెంచా చొప్పున
వేయించిన వెల్లుల్లి ముక్కలు-చెంచా
వేయించిన ఉల్లిపాయ ముద్ద-చెంచా
పెరుగు-పావుకప్పు
గులాబీ నీరు-2 చెంచాలు
గరం మసాలా-2 చెంచాలు
జాజికాయపొడి-అరచెంచా
ఉప్పు-తగినంత
కొత్తిమీర-కట్ట
అల్లం తరుగు-కొద్దిగా
లవంగాలు-4

తయారీ విధానం

పాన్‌ను గ్యాస్‌పై పెట్టి నూనె వేడి చేయాలి. అందులో యాలకులూ, బిర్యానీ ఆకులూ, లవంగాలు వేగించాలి. 2 నిమిషాలయ్యాక అందులో మటన్ ముక్కలు వేసి మరో రెండు నిముషాల తర్వాత అందులో తగినంత ఉప్పు, పసుపు, నీళ్లు పోసి మూత పెట్టేయాలి. కాసేపటికి ఆ నీళ్లు మరుగుతాయి. తర్వాత అందులో అల్లం, వెల్లుల్లి ముద్ద, ధనియాలపొడి, కారం, వెల్లుల్లి ముక్కలు, ఉల్లిపాయ ముద్ద వేసి బాగా కలపాలి. మటన్ ముక్కలు కాస్త మెత్తగా ఉడికిన తర్వాత పెరుగు, గులాబీ నీరు, గరం మసాలా, జాజికాయ, దాల్చిన చెక్కపొడి వేసి మూత పెట్టాలి. 3 నిముషాల తర్వాత మూతతీసి గోధుమపిండి ముద్దను అంచులకు అతికించి సన్ననిమంటపై ఉంచాలి. అది చిక్కని గ్రేవీలా తయారయ్యాక కొత్తిమీర, అల్లం తరుగుతో గార్నిష్ చేస్తే మటన్ నిహారి రెడీ.

స్పైసీ చికెన్ కర్రీ

కావాల్సిన పదార్థాలు

బోన్‌లెస్ చికెన్-కిలో
ఆవనూనె-5 టేబుల్‌స్పూన్లు
కాళొంజిగింజలు(ఉల్లిగింజలు)-టీస్పూను
సోంపు-టీస్పూను
వెల్లుల్లి తురుము-2 టేబుల్‌స్పూన్లు
ఉల్లిపాయలు-నాలుగు
టొమాటోలు-నాలుగు
అల్లం తురుము-టీస్పూను
పచ్చిమిర్చి-మూడు
కరివేపాకు-4 రెబ్బలు
టొమాటో గుజ్జు-టేబుల్‌స్పూను
కారం-టేబుల్‌స్పూను
మిరియాలపొడి-టీస్పూను
జీలకర్ర పొడి-టీస్పూను
ఉప్పు-రుచికి సరిపడా
బ్లాక్‌సాల్ట్-చిటికెడు
కొత్తిమీర తురుము-2 టేబుల్‌స్పూన్లు
పుదీనా-చిన్న కట్ట

తయారీ విధానం:

ముందుగా బాణలిలో ఆవనూనె వేడిచేసి అందులో కాళొంజి గింజలు, సోంపు వేసి చిటపటమన్నాక వెల్లుల్లి తురుము కూడా వేసి వేయించాలి. అందులోనే ఉల్లిముక్కలు, టొమాటోముక్కలు, అల్లం తురుము, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగనివ్వాలి. తర్వాత కరివేపాకు తురుము కూడా వేసి వేగాక చికెన్ ముక్కలు, టొమాటో గుజ్జు వేసి కలపాలి. తరవాత ఉప్పు, కారం, మిరియాలపొడి, జీలకర్ర పొడి, బ్లాక్‌సాల్ట్ అన్నీ వేసి సిమ్‌లో ఉడికించాలి. చివరగా దించేముందు పుదీనా తురుము, కొత్తిమీర తురుము వేసి కలిపి దించితే సరి.

మెక్సికన్ స్టార్ చికెన్

కావాల్సిన పదార్థాలు

చికెన్ ఛాతీ ముక్కలు-2
ఉల్లిపాయలు-2
అల్లం, వెల్లుల్లి పేస్ట్- ఒకటిన్నర టీస్పూను
నూనె-4 టేబుల్‌స్పూన్లు
కారం-అరటీస్పూను
పసుపు-పావుటీస్పూను
ధనియాలపొడి-పావుటీస్పూను
పచ్చిమిర్చి-4
ఆకుపచ్చ క్యాప్సికమ్-పావుకిలో
రెడ్ క్యాప్సికమ్-1
పసుపు క్యాప్సికమ్-1
టమోటాలు-3
గరంమసాలా-పావుటీస్పూను
ఉప్పు-తగినంత

తయారీ విధానం

ముందుగా చికెన్ ముక్కలకు కాస్త గరంమసాలా, ఉప్పు పట్టించి అరగంటసేపు నాననివ్వాలి. తర్వాత పాన్‌లో నూనె వేడిచేసి అందులో చికెన్ ముక్కలు ఐదు నిమిషాలు వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. అదే బాణలిలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగాక మిగిలిన పసుపు, ధనియాలపొడి వేసి కలపాలి. తర్వాత టొమాటో ముక్కలు, ఆకుపచ్చ క్యాప్సికమ్ ముక్కలు కూడా వేసి కాస్త ఉడికించి తీసి మొత్తాన్నీ మిక్సీలో వేసి పేస్ట్ చేయాలి. ఈ మిశ్రమాన్ని మళ్లీ పాన్‌లో వేయాలి. అందులోనే వేయించిన చికెన్ ముక్కలు, ఎరుపు, పసుపు క్యాప్సికమ్ ముక్కలు, ఉప్పు, కారం వేసి ఉడికించి దించితే మెక్సికన్ స్టార్ చికెన్ రెడీ.

నీడ గుర్తించండి

పిల్లలూ..!
మీకు బొమ్మలంటే భలే ఇష్టం కదూ! మీకోసం ఇక్కడొక స్టార్ ఫిష్‌ని ఉంచాం. పక్కనే వున్న నీడల్లో స్టార్ ఫిష్ అసలైన నీడెక్కడుందో గుర్తించి సున్నా చుట్టేయండి.



దారి కనిపెట్టండి

చింటుకు సంబంధించిన ఒక వస్తువు ఈ మంచు కొండల్లో దాగుంది. అదెక్కడుందో వెతికి చింటు దాన్ని తెచ్చుకునే దారిని కనిపెట్టండి.

ఎన్నున్నాయి

ఇక్కడ కొన్ని వస్తువులని ఉంచాం. వాటిలో ఒకే రకం వస్తువులు ఎన్నున్నాయో లెక్కించి కింద వున్న బాక్సుల్లో ఆ వస్తువు బొమ్మకి ఎదురుగా ఆ అంకెని రాసేయండి.





బుజ్జి స్టార్

హాయ్ ఫ్రెండ్స్! నేనొక స్టార్‌ని. ఇది నా చిన్ననాటి ఫోటో. ఇంతకీ నేనెవరో గుర్తించండి?

జ : భావన

కనిపెడదాం

టోపీ ధరించి వున్న ఈ వ్యక్తి బొమ్మలో ఒక షూ కూడా దాగుంది. అదెక్కడుందో గుర్తించి సున్నా చుట్టేయండి.

చుక్కలు కలపండి



పదాలు కనిపెట్టండి

ఇక్కడ వ్యవసాయానికి సంబంధించిన కొన్ని పదాలని వుంచాం. పైనున్న అక్షరాల పట్టికలో ఆ పదాలు ఎక్కడున్నాయో గుర్తించి పెన్‌తో మార్క్ చేయండి!

r	v	r	e	m	r	a	f	z	b
a	e	s	u	o	h	m	r	a	f
t	c	k	p	d	j	s	r	h	q
r	r	p	c	n	t	n	y	l	f
a	o	y	l	a	u	g	x	o	i
c	p	u	b	o	t	x	t	i	e
t	s	l	r	w	u	s	i	i	l
o	e	i	e	t	z	g	y	r	d
r	p	k	y	y	y	v	h	a	s
e	i	p	y	r	i	a	d	z	h

barn   crops   dairy

farmer   farmhouse   field

haystack   plough   stable

tractor



అతిపిన్న నావికుడు

పిల్లలూ మీకు నీళ్లలో ఆటలాడడం అంటే భలే ఇష్టం కదా. చాలా మంది నీళ్లలో ఈతకొట్టే వుంటారు. బీచ్‌లు, నదీ తీరాల్లో అలలతో ఆటలాడడం సరదాగా పడవ ప్రయాణం వంటివి చేసే వుంటారు.. ఒడ్డు దగ్గర ఎన్ని ఆటలాడినా పడవలో నీళ్ల మధ్యలోకి వెళ్లగానే కొందరికి భయం మొదలవుతుంది. చిత్రేష్ తాథా మాత్రం అలా కాదు.

ఎందుకంటే పడవ నడపడంలో ఆరితేరిన ఈ చెన్నై చిన్నోడు ఇప్పటికే జాతీయ, అంతర్జాతీయ నావిక పోటీల్లో పతకాలు గెలుచుకున్నాడు. మొదట నావిక శిక్షణలో ప్రవేశించింది చిత్రేష్ చెల్లెలు మేఘన. తన నుండి ప్రేరణ పొందిన ఈ చిన్నారి ఎనిమిదవ ఏట యాచింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కోచ్ పెటా కాన్‌వే, ఉమేష్‌ల వద్ద శిక్షణ ప్రారంభించాడు. నీళ్ల మధ్యకి వెళ్లడం ఆనందాన్ని కలిగించినా ఒంటరిగా పడవ నడపడం మాత్రం తొలి రోజుల్లో కాస్త భయం కలిగించేది. అయితే వివిధ నావికా క్రీడా పోటీల్లో పాల్గొని పతకాలు సాధించడం తనకి మరింత ప్రేరణనిచ్చింది. 2013లో నిర్వహించిన ఇండియా ఇంటర్నేషనల్ రెగెట్టా అండర్-12 విభాగంలో బంగారు పతకం సాధించిన చిత్రేష్‌కి అప్పటి నుండి వెనుదిరగాల్సి రాలేదు. చిన్నారుల పడవ పోటీల్లో 'ఆప్టిమిస్ట్' విభాగంలో సాధారణంగా 15 సంవత్సరాల పిల్లలకి మాత్రమే ప్రవేశం వుంటుంది. అలాంటి పోటీల్లో 12ఏళ్లకే ప్రవేశాన్ని పొంది పతకాన్ని సొంతంచేసుకున్నాడు చిత్రేష్. ఐర్లాండ్, ఫ్రాన్స్, యుకె, మలేషియా, టర్కీ, నెదర్లాండ్స్, బహ్రెయిన్, మాల్టా దేశాల్లో నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాడు. రోజుకు ఆరు గంటల సాధన చేసేవాడు. ఆరునెలలపాటు బడికి సెలవుపెట్టి నావిక శిక్షణకే ఎక్కువ సమయం కేటాయించినా చదువును మాత్రం పక్కనపెట్టలేదు. అధ్యాపకుల సాయంతో రాత్రి సమయాల్లో తన చదువుని కొనసాగించేవాడు. 2014 ఏషియన్ గేమ్స్‌లో భారత్ నుండి ప్రవేశం పొందిన అతిపిన్న వయసున్న బాలుడిగా గుర్తింపుతో పాటు ఆసియాలో అతిపిన్న నావికుడిగా గిన్నిస్ రికార్డును సొంతం చేసుకున్నాడు చిత్రేష్.

పదవికాసం - 47

కూర్పు: రావెళ్ల

ఆధారాలు

అడ్డం

1. మూలిగే నక్క మీద ఇది పడింది (4)
3. ప్రేమ (4)
7. తల్లి (2)
8. ఇది పూర్తికాలేదని చెప్పండి (3)
9. తెలుగు సంవత్సరాలలో మూడవది కుడి నుండి (2)
12. నాన్న తమ్ముడు (3)
13. కష్టం (3)
17. సూది మందు (2)
18. వంశం (3)
19. ఒక అప్సర (2)
22. చిన్న రాజు (4)
23. మొదలు పెట్టడంలో మొదలు లేదు (4)

1		2			3	4		5
				6				
7			8				9	
		10				11		
	12				13			
14				15				16
17			18				19	
		20				21		
22					23			

నిలువు

1. అటుదిటు కావడం (4)
2. షడ్రుచులలో ఒకటి (2)
4. యాచన (2)
5. శివుడి అనుచరుల్లో ఒకరు (4)
6. ప్రత్యేకం లాంటిదే (3)
10. ఒక అరబ్బు దేశం (3)
11. మొప్పలతో శ్వాసించేవి (3)
14. ఎన్నికల్లో నిలబడు (4)
15. దుకాణం (3)
16. నగ (4)
20. పెన్నులో పోసి రాసేది (2)
21. తుది లేని పరమాన్నం (2)

సుడోకు

5		3		6	8		9	
9	6		7		2		8	
8								
	4	9		1			5	
						8		
3				9	4			1
						5		3
1			6		5			
7		8	3	2	9			

6	8	4	7	2	5	9	3	1
7	3	5	1	6	9	8	4	2
9	1	2	3	8	4	5	6	7
2	5	6	4	9	7	3	1	8
8	9	1	2	3	6	4	7	5
3	4	7	5	1	8	2	9	6
1	2	8	6	4	3	7	5	9
4	7	9	8	5	1	6	2	3
5	6	3	9	7	2	1	8	4

గతవారం జవాబులు

1 ద	ర	2 ఖా	స్తు		3 ఐ	4 హు	ప్రీ	5 హి
రి		దీ		6 ఆ		తం		మ
7 చే	ట		8 జా	రు	డు		9 మ	ఖం
రు		10 అ		ద్ర		11 కా		డం
	12 నా	లు	గు		13 తో	రా	లు	
14 పో		పు		15 లో		లు		16 ప
17 డ	బ్బు		18 వా	గు	డు		19 చె	ర
గ		20 సా		ట్టు		21 హో		హి
22 రి	స	రా	స		23 కా	లా	తీ	తం

కాశ్మీర్ అరుపులు



కాశ్మీరంటే రాళ్ల వర్షం.. కాశ్మీరంటే పెల్లెట్ల వడగళ్లు... అనేంతగా ముఖచిత్రం మారిపోయాక.. జన జీవనం గడ్డకట్టుకు పోయాక... దేశం ముఖం మసకబారి పోయింది. ఒకప్పటి అద్భుత లోకం హృదయం చెమ్మగిల్లింది. మానవత హృదయం ఘనీభవిస్తోన్న కాశ్మీరంలో తనది అనంత్‌నాగ్. కల్లోల కాశ్మీరంలో విషాద కడలైన ఆ ప్రాంతంలో ఒమర్ హఫీజ్ మానవతా కార్యక్రమాలు నిర్వహి స్తున్నాడు. మహిళా సాధికారత, లైంగిక హింస, బాలల విద్య వంటి అంశాలపై తీవ్ర చర్చ చేస్తున్నాడు. ఇంతలో కాశ్మీర్ భగ్గుమంది. ఆ తర్వాత ఎన్నో రోజులు గడిచినా చిచ్చు ఆరలేదు. ఆ మంటల్లో, పొగల్లో దేశంలోని ప్రజలు కాశ్మీర్‌పై కన్నెత్తి చూడలేదు.. భయంతో... తెలీనితనంతో. బయటేం అనుకుంటున్నారో..? అసలు సమస్య మా వరకేనా... దేశం మా బాధను పంచుకుంటోందా...? తెలియదు..! తెలిసే అవకాశం లేదు..! ఈ విషయం ఒమర్‌ను కలచివేసింది. అందుకే తాత్కాలికంగా అనంత్‌నాగ్‌ను విడిచిపెట్టాడు. దేశమంతా తిరిగాడు. సంస్కృతులు, భాషలు, ప్రాంతాలు ఇలా ఎన్నో వైరుధ్యాలు, వైవిధ్యాలున్న భారత్‌ను కలిశాడు. ప్రతి చోట తమ గుండె కోతను తెరిచి చూపించాడు. దేశం అందానికి, శోభకు కేన్వాస్‌ను పరిచే కాశ్మీరం ఎలా గుండె పగిలేలా ఏడుస్తుందో 'స్క్రీమింగ్ కేన్వాస్: కాశ్మీర్' వీడియో ప్రాజెక్ట్ ద్వారా ప్రతి గుండెను తడిమే ప్రయత్నం చేశాడు. కాశ్మీర్ ప్రజలతో తమ భావాలను పెయింటింగ్‌లు, ఫొటో-ఆర్ట్‌లు, ఇన్‌స్టాల్‌మెంట్‌ల ద్వారా పంచుకున్నారు యువ కళాకారులు. 14 రాష్ట్రాలకు చెందిన 20 మంది కళాకారులు అర్థవంతమైన, ఆలోచన కలిగించేలా అంశాల్ని వాటిల్లో వివరించారు. అందం, సంతోషం, వైవిధ్యంతో కళకళలాడే కాశ్మీర్ మహిళ రూపం నెత్తుటి కన్నీరు, చెదిరిన జీవంతో కేన్వాస్‌పై విషాద సిరా ఛాయల్ని అద్దింది ఢిల్లీ పెయింటర్ ముస్కాన్. రాళ్ల మూకల చేతుల్లో పూల గుత్తుల్ని, సైనికులు పెల్లెట్ల బదులు రంగుల నీటి బుడగల్ని వదలాలని ఆకాంక్షించాడు జార్ఖండ్‌కు చెందిన అనురాగ్ తోప్నా. కాశ్మీర్‌లో ఛాందసులు స్కూళ్లను తగులబెట్టిన విషయాన్ని 'ఓ సగం కాలిన పుస్తకం' ద్వారా కళ్లకు కట్టారు చెన్నైకి చెందిన సాహిల్ సాగర్. శాంతి లోకంలో అలజడులని... తెల్లటి కుర్చీని ఎర్రటి చుక్కలు పాడు చేసినట్టుగా చూపాడు. కాశ్మీర్ భాగం కనిపించని భారత్ ద్వారా ఒక్కప్రదేశమే కాదు అందులోని ప్రజలు కూడా మనవారే... మనకు ముఖ్యమే... వారి దుస్థితికి స్పందించాలని చురక వేశాడు కేరళవాసి జితిన్ ప్రసన్నన్. కష్ట కాలంలో అథ్‌వాస్- స్నేహ హస్తాన్ని చాచిన మిగతా యువ భారత్‌ను చూసి ఒమర్ కాసింత ఓదార్పుతో మళ్లీ అనంత్ నాగ్ వెళ్లాడు. ఆ కళాకారుల భావ చిత్రాల్ని వెంటేసుకెళ్లాడు.



సూక్ష్మంలో...



అరచేతిలో ఇమిడిపోయేంత చిన్ని కళాకృతుల్లో విశాలమైన విషయాల్ని చెప్పే సూక్ష్మ కళలెన్నో. బరోక్ శైలిలో చెక్కను తొలచి పెట్టెల రూపంలో చేసిన 'సూక్ష్మ అద్భుతాల' (స్మాల్ వండర్స్)ను ఒంటారియో ఆర్ట్ గేలరీలో ప్రదర్శనకు తెచ్చారు. 1500-1530ల్లో మాత్రమే రూపుదిద్దుకున్న ఈ తరహా కళావస్తువులు ప్రపంచంలో 135 మాత్రమే ఉన్నాయని తేలింది. వాటిలో 60 కళాకృతులను సేకరించిన పరిశోధకులు అంత సూక్ష్మంగా ఎలా చేయగలిగారనే విషయంతో పాటు అసలెందుకు వీటిని రూపొందించారు? కేవలం 30 ఏళ్లలో ఎందుకు ఆపేశారు? కేవలం కళావస్తువులేనా మరేదైనా మర్మం ఉందా? అనే అంశాల్ని తేల్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సాధారణ కంటి చూపుతో కనిపించని అతి సూక్ష్మమైన డిటైల్స్ ఉన్నాయని వారి పరిశోధనలో తెలిసింది. ఎక్స్-రే, సీటీ స్కాన్ టెక్నాలజీ, అధునాతన ఫొటోగ్రాఫిక్ పద్ధతుల ద్వారా లోపలి విషయాల్ని చూసే యత్నం చేస్తున్నారు. ఊహించని విధంగా ఇవి కేవలం ఒక కలప ముక్కను తొలచి చేసినవి కావని విడి, విడిగా ఉన్న విభాగాల్ని అతి చిన్న మేకుల్ని వినియోగించి కలిపారని తెలిసింది. వీటిని కింగ్ హెన్రీ-8 వంటివారే తమ వద్ద ఉంచుకోవడంలో రహస్య కోడ్ ఏదైనా ఉండొచ్చని భావిస్తున్నారు. దాన్ని డీకోడ్ చేయడం కూడా కష్టమవుతోంది. నగిషీలుగా బంగారు, వెండి తాపడాల అవశేషా లుండటంతో స్కాన్ చేయడం కష్టమవుతోంది. ఏదైనా మనిషి కళాత్మకత, పనితనానికి చక్కటి ఉదాహరణలుగా నిలిచిపోతాయి ఈ వుడ్ బాక్స్ కార్వింగ్‌లు.



Check List

Book Number	KNSR02B153	Date	03/09/22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	No		
Missing Pages	No		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	[illegible]	Pages	29